జనం కోసం - మన అక్షరం

# అక్షర వెలుగు

తెలుగు దిన పత్రిక

www.aksharavelugu.com

బుధ వారం
27.04.2022
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్
సంపుటి - 01, సంచిక-62
పేజీలు - 4 వెల రూ. 5

ఎడిటర్ :
గోనుకొండ వృద్ధిరాజు

Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Karimnagar, Warangal, Mahaboobnagar, Kammam, Medak

**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో విలేకరులుగా పనిచేయడానికి ఆహ్వానిస్తున్నాము. సామాజిక దృక్పదం, అవినీతి, అక్రమాలపై అక్షర గళాన్ని వినిపించే దమ్మున్న విలేకరులు 'అక్షర వెలుగు' తెలుగు దిన పత్రికలో పని చేయడానికి ఈ క్రింది మేయిల్ అడ్రస్‌కు వివరాలను పంపండి

Mail: aksharavelugudaily@gmail.com

8985893382

# టిమ్స్ దావఖానాలకు ముఖ్యమంత్రి కేసీఆర్ భూమి పూజ

## కొత్త ఆస్పత్రల నిర్మాణంతో పేదలకు అందుబాటులో మెరుగైన వైద్యం

- ప్రజలకు పైసా ఖర్చు లేకుండా వైద్య సేవలు
- వైద్యరంగం పటిష్ఠతకు ప్రత్యేక చర్యలు
- మతం క్యాన్సర్ లాంటిదంటూ హెచ్చరికలు
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కెసిఆర్ సూచన
- నగరంలో ఆస్పత్రులకు శంకుస్థాపన అనంతరం సభలో ప్రసంగం



**హైదరాబాద్, ఏప్రిల్ 26 (అక్షర వెలుగు):** పేదలకు కార్పోరేట్ స్థాయి వైద్యం అందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని సిఎం కెసిఆర్ అన్నారు. హైదరాబాద్ నలుచెరుగులా ఆస్పత్రలు ఏర్పాటుతో ఇక వైద్యానికి ఢోకా ఉండదన్నారు. వైద్య విధానాన్ని పటిష్టపరిచే లక్ష్యంతో ముందుకెళ్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. మంగళవారం గచ్చిబౌలి, ఎల్బీనగర్, సనత్‌నగర్, అల్వాల్‌లో టిమ్స్ ఆసుపత్రులకు భూమిపూజ చేశారు. అనంతరం అల్వాల్‌లో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ భవిష్యత్‌లో కరోనాలాంటి మహమ్మారిలాంటి వైరస్‌లు వస్తాయని నిపుణులు చెప్పారని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. మరి ఏం చేయాలంటే ఒక రాష్ట్రం గానీ, దేశం గానీ, ఒక నగరం గానీ ఎవరికైతే పటిష్టమైన వైద్య వ్యవస్థ ఉంటదో వారు తక్కువ నష్టం బయటపడుతారనీ, వ్యవస్థ బాగా ఉండదో వాళ్లు నష్టాలకు గురై 2



# కెసిఆర్ పతనం మొదలయ్యింది

- మరో ఏడాది కాలంమాత్రమే మిగిలింది
- టీఆర్ఎస్‌కు బుద్ది చెప్పేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారు
- టీఆర్ఎస్ తొత్తు అధికారులకు మిత్తితో సహా చెల్లించాల్సిందే
- ఖమ్మం సన్నాహక సమావేశంలో రేవంత్ ప్రకటన

**ఖమ్మం, ఏప్రిల్ 26 (అక్షర వెలుగు):** ముఖ్యమంత్రి కేసీఆర్ పతనానికి 365 రోజులే మిగిలున్నాయని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి జోస్యం చెప్పారు. టిఆర్ఎస్‌కు ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఖమ్మంలో మాట్లాడుతూ..సీఎం కేసీఆర్‌పై ఘాటు విమర్శలు చేశారు. వరంగల్ సభ నేపథ్యంలో ఖమ్మం డీసీసీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తలతో ఆయన సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. ప్రస్తుతం ఇతర పార్టీ నాయకులను, కార్యకర్తలను వేధిస్తున్న అధికారుల పేర్లు డైరీలో రాసి పెడుతున్నానని, మిత్తి సహా వారికి తిరిగి చెల్లిస్తామని వార్నింగ్ ఇచ్చారు. చట్టాలను అమలు చేయాల్సిన అధికారులు వాటిని ఉల్లంఘిస్తున్నారని, ఆ ఆఫీసర్లు రిటైర్ అయినా వారిని కోర్టుకు లాగుతామని రేవంత్ రెడ్డి చెప్పారు. ఖమ్మం జిల్లా అంటే కాంగ్రెస్ ఖిల్లా అని మరోసారి నిరూపించాలని రేవంత్ రెడ్డి 2

# రెండు వారాలుగా పెరుగుతున్న కరోనా కేసులు

- ఢిల్లీలో మరో మూడు నాలుగు వారాల్లో గరిష్ఠానికి కోవిడ్ కేసులు
- కేంబ్రిడ్జ్ ట్రాకర్
- ఢిల్లీ, హరియాణాల్లో పెద్ద సంఖ్యలో పాజిటివిటీ.
- నాలుగో వేవ్ భయంతో పలు రాష్ట్రాల్లో ఆంక్షలు.



**ఢిల్లీ, ఏప్రిల్ 26 (అక్షర వెలుగు):** దేశంలో కరోనా వైరస్ కేసులు దాదాపు మూడు నెలల తర్వాత మళ్లీ పెరుగుతున్నాయి. జనవరి చివరి వారం నుంచి క్రమంగా తగ్గిన కేసులు.. మార్చి నాటికి పూర్తిగా అదుపులోకి వచ్చాయి. కానీ, మళ్లీ ఏప్రిల్ రెండో వారం నుంచి పెరుగుదల నమోదయ్యింది. తొలుత ఢిల్లీ, దాని చుట్టుపక్కల ప్రాంతాల్లో మొదలై ప్రస్తుతం అన్ని రాష్ట్రాల్లో మెల్లగా పెరుగుతున్నాయి. ఢిల్లీ రోజువారీ కేసులు 1000 దాటుతున్నాయి. దీంతో కట్టడికి చర్యలు చేపట్టారు. దేశంలో ప్రస్తుతం రాజధాని ఢిల్లీ, దాని పరిసర ప్రాంతాల్లో కేసులు భారీగా నమోదవుతున్నాయి. ఢిల్లీ, యూపీ, హరియాణాలో కేసులు పెరుగుదల ఆందోళనకరంగా ఉంది. 2

# గవర్నర్‌ను పదేపదే అవమానించడం తగదు

- సూచించిన వ్యక్తికి ఎమ్మెల్సీ తిరస్కరించినందుకే కక్ష
- కెసిఆర్‌ను ప్రజలు నిలదీసే రోజులు వస్తున్నాయి
- వేయిస్తంభాల గుడిని దర్శించుకున్న కిషన్ రెడ్డి



**వరంగల్, ఏప్రిల్ 26 (అక్షర వెలుగు):** గవర్నర్‌ను తరచూ అవమానించడం సరికాదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ సీఎం కేసీఆర్ గవర్నర్ పట్ల అమర్యాదగా వ్యవహరించడం సరికాదన్నారు. కెసిఆర్‌కు గవర్నర్‌కు మధ్య గ్యాప్‌నకు బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందరే కారణమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. వరంల్‌లో ఆయన వేయిస్థంభాల గుడిని, భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. హుజూరాబాద్ ఎన్నికల కోసం ఓ వ్యక్తికి ఎమ్మెల్సీ ఇవ్వకపోవడం వల్లే గవర్నర్‌పై కేసీఆర్‌కు కోపం వచ్చిందన్నారు. అందుకే గవర్నర్‌ను 2

# పోడు సమస్యలపై కెసిఆర్‌కు చిత్తశుద్ది ఏదీ

భద్రాద్రిలో కొనసాగుతున్న షర్మిల యాత్ర



**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 26 (అక్షర వెలుగు):** పోడు భూముల సమస్య పరిష్కరించడంలో సీఎం కేసీఆర్‌కు చిత్తశుద్ధి లేదని వైఎస్సార్టీపీ అధినేత్రి వైఎస్ షర్మిల విమర్శించారు. జిల్లాలోని బూర్గంపాడు మండలం రెడ్డిపాలెంలో షర్మిల పాదయాత్ర కొనసాగుతోంది. ఈ సందర్భంగా వైఎస్సార్టీపీ అధినేత్రి మాట్లాడుతూ... పట్టాలు ఇవ్వక పోగా ఉన్న వాటికి లాక్కున్నారన్నారు. రైతులు కోటీశ్వరులు అయితే ఎందుకు ఆత్మహత్యలు చేసుకుంటారని ప్రశ్నించారు. తప్పుడు సంతకం పెట్టి యాసంగిలో రైతులను నిండా ముంచారన్నారు. రైతులను ఆదుకోని దిక్కుమాలిన పాలన కేసీఆర్ ది అని వ్యాఖ్యానించారు. తెలంగాణలో కేసీఆర్ మోసం చేయని వర్గం లేదన్నారు. ప్రతిపక్షాలు ప్రశ్నించక పోవడం వల్లనే కేసీఆర్ అరాచకాలు చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్‌లో గెలిచిన ఎమ్మెల్యేలు టీఆర్ఎస్‌లో చేరుతున్నారని షర్మిల అన్నారు.

# పోలీస్ ఉద్యోగ నోటిఫికేషన్ సరే

- మిగతా ఉద్యోగాల సంగతేంటి
- వాటికి కూడా నోటిఫికేషన్ ఇవ్వాలి
- సిఎం కెసిఆర్‌కు బండి సంజయ్ లేఖ



**హైదరాబాద్, ఏప్రిల్ 26 (అక్షర వెలుగు):** రాష్ట్రంలో రాజకీయాలు రోజురోజుకు వేడీ రాజుకుంటున్నాయి. తెరాస, భాజపా, కాంగ్రెస్‌లు పరస్పర విమర్శ బాణాలు ఎక్కుపెడుతున్నారు. ముఖ్యంగా తెరాస-భాజపా నాయకుల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గమనేలా రాజకీయ పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. అధికార గులాబీ పార్టీపై కాషాయం నిప్పులు చెరుగుతోంది. ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రజాసంగ్రామ యాత్ర పేరుతో ఊరూరా తిరుగుతూ కేసీఆర్ పార్టీపై విమర్శలు ఎక్కుపెడుతున్నారు. సంక్షేమ పథకాల వైఫల్యం, డబుల్ బెడ్‌రూంలు, నిరుద్యోగ భృతి, ఉద్యోగ నోటిఫికేషన్లు, కాళేశ్వరం నీళ్లు, రైతుల కష్టాలు, ధాన్యం కొనుగోళ్లు.. ఇలా ప్రతి 2

# మరోసారి ఉదారత చాటుకున్న సోనూసూద్..

- ఓ చిన్నారికి రూ.16 కోట్ల ఇంజెక్షన్ కోసం భారీ సాయం
- అరుదైన వ్యాధితో బాధపడుతున్న నాగ్‌పూర్ చిన్నారి.
- జాల్ గెన్జ్ మా ఇంజెక్షన్ కోసం సోనూ విరాళాల సేకరణ
- ఇప్పటి వరకూ రూ.4 కోట్ల సమకూరినట్టు వెల్లడి.



**ఢిల్లీ, ఏప్రిల్ 26 (అక్షర వెలుగు):** కరోనా కట్టడికి దేశంలో విధించిన లాక్‌డౌన్ కారణంగా నిరుపేదలు, వలస కూలీలు ఎదుర్కొన్న కష్టాలకు చలించిపోయి తన వంతు సాయం చేయడానికి ముందుకొచ్చారు నటుడు సోనూసూద్. అప్పటి వరకూ సోనూసూద్ అంటే కేవలం తెరపై ప్రతి నాయకుడిగానే చూసిన ప్రజలకు ఆయన గొప్ప మనసు గురించి అప్పుడే తెలిసింది. ఈ రియల్ హీరో అనేక సేవా కార్యక్రమాలతో ఆపదలో ఉన్నవారిని, కష్టాల్లో ఉన్నవారికి ఆపన్నహస్తం అందజేస్తున్నారు. తాజాగా ఆయన మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. స్పైనల్ మస్కులర్ ఆత్రోపి అనే అరుదైన వ్యాధితో బాధపడుతున్న నాగ్‌పూర్‌కు చెందిన ఓ 16 నెలల చిన్నారి విహాన్ ప్రాణాలు దక్కాలంటే రెండు నెలల్లోపు రూ.16 కోట్ల ఖరీదైన ఇంజెక్షన్ ఇవ్వాలి. అయితే, అంత ఖరీదైన ఇంజెక్షన్ ఇప్పించే స్థోమతలేని ఆ చిన్నారి తల్లిదండ్రులు డాక్టర్ విక్రాంత్, మీనాక్షి అకుల్వార్ తమ బిడ్డ పరిస్థితి చూసి తల్లడిల్లిపోతున్నారు. తమ బిడ్డను బతికించుకోవాలని తాపత్రయపడుతున్న దంపతులకు రూ.16 2

# హామీలను అమలు చేసిన ఘనత కెసిఆర్ దే

- ఇవ్వని హామీలను కూడా అమలు చేస్తున్నాం
- సిఎం కెసిఆర్ ధృడచిత్తమే తెలంగాణకు వరం: కడియం



**వరంగల్, ఏప్రిల్ 26 (అక్షర వెలుగు):** గత ప్రభుత్వ కాలంలో మ్యానిఫెస్టోలో లేని 76 పథకాలను అమలుచేశామని టిఆర్ఎస్ ఎమ్మెల్సీ, మాజీ డిప్యూటి సిఎం కడియం శ్రీహరి పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన, ఇవ్వని హామాలను కూడా నెరవేర్చిన ఘనత సిఎం కెసిఆర్‌దని అన్నారు. టిఆర్ఎస్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఆయన ఆర్ఎన్ఎతో మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గుర్తించి..వాటిని అమలు చేస్తున్న మహా నాయకుడు కెసిఆర్ అన్నారు. రైతులకు మద్దతు ధరను రాబట్టే విషయంలో కేంద్రంతో అలుపెరుగని పోరాటం చేశారని అన్నారు. ధాన్యం సేకరణ అన్నది జాతీయ విధానం కావాలన్న టిఆర్ఎస్ వాదనకు మద్దతు లభించిందన్నారు. రైతులను ఆదుకునేందుకు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిటల ఏర్పాటుకు కూడా సంకల్పించారని అన్నారు. దీని అమలుకు త్వరలోనే ప్రయత్నిస్తామని కెసిఆర్ స్పష్టంగా చెప్పారు. రైతుల అభివృద్ధే ధ్యేయంగా కెసిఆర్ ప్రభుత్వం పనిచేస్తుందని కడియం చెప్పారు. వందశాతం 2

# రేవంత్ సవాల్‌ను స్వీకరిస్తున్నా....

- నీతికి నిజాయితీకి కట్టుబడ్డ కుటుంబం మాది
- ఖమ్మంలో కాంగ్రెస్, బిజెపి మ్యాచ్ ఫిక్సింగ్ రాజకీయాలు
- రేణుకా చౌదరి గురించి ప్రజలకే ఎక్కువ తెలుసు
- రేవంత్ తీరుపై మంత్రి పువ్వాడ అజయ్ ఆగ్రహం



**ఖమ్మం, ఏప్రిల్ 26 (అక్షర వెలుగు):** కొడంగల్‌లో ఓడిపోతే రాజకీయాల నుంచి తప్పుకుంటానన్న.. సవాల్‌కు టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి కట్టుబడి ఉండాలని మంత్రి పువ్వాడ అజయ్ అన్నారు. మంగళవారం టీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో అజయ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ నాయకులకు కళ్లు మూసిన తెరచినా నేనే కనపడుతున్నా. నీతికి నీజాయితీకి కట్టుబడ్డ కుటుంబం పువ్వాడ కుటుంబం. పేదల ఆస్పత్రిగా వేలమంది డాక్టర్లను మమత మెడికల్ కళాశాల తీర్చిదిద్దింది. మంత్రి కేటీఆర్‌ని చూసి నేనే కాదు అరవై లక్షల మంది కార్యకర్తలు లేచి లేచి పడుతున్నారు.. కేటీఆర్ కేసీఆర్‌లను చూసి ఉప్పొంగి పోతాం. రేణుకాచౌదరి చరిత్ర ఏంటో ఖమ్మం ప్రజలకు తెలుసు.రేణుకాలా నేను మాట్లాడగలను... నాకు సంస్కారం అడ్డు వస్తుంది. ఖమ్మం జిల్లా ప్రజలు అమాయకులు కాదు.... కాంగ్రెస్ మాటలు నమ్మే పరిస్థితిలో లేరు. ఒకొక్కడు కాదు షేర్ ఖాన్.. వందల మంది రండి చూసుకుందామంటూ మంత్రి అజయ్ సినిమా డైలాగ్ చెప్పారు. ఖమ్మంలో కాంగ్రెస్ బీజేపీలు మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకుని కుట్ర రాజకీయాలకు పాల్పడుతున్నాయి' అని మంత్రి పువ్వాడ అజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి విసిరిన సవాలుపై మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ 2

# జెండా పండుగలో అంతా పాల్గొనాలి

- అన్నిగ్రామాల్లో ఉదయమే గులాబీజెండా ఎగరాలి
- ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కెటిఆర్ పిలుపు



**హైదరాబాద్, ఏప్రిల్ 26 (అక్షర వెలుగు):** టీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా పార్టీ శ్రేణులు జెండాపండుగలో పాల్గొనాలని ఐటీ పురపాలకశాఖ మంత్రి, టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. టీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, పార్టీ జిల్లా అధ్యక్షులు, పార్టీ జనరల్ సెక్రెటరీలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో గ్రామ కమిటీ, సర్పంచ్, ఎంపీటీసీ, రైతు బంధు కమిటీ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు అంతా కలిసి గ్రామంలోని పార్టీ శ్రేణులతో అందరినీ కలుపుకొని ఈ జెండా పండుగ కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. ఉదయం 9గంటలకు తెలంగాణలో ఉన్న అన్ని గ్రామాల్లో టీఆర్ఎస్ పార్టీ జెండా ఎగరాలనీ, దీంతోపాటు పట్టణాల్లోని బస్తీలు వార్డ్ కమిటీల ఆధ్వర్యంలో జెండాలు ఎగురవేయాలని సూచించారు. జెండా పండుగకు సంబంధించి అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలన్నారు. ప్రస్తుతం జరుగుతున్న కార్యక్రమం పార్టీ ప్రతినిధుల కార్యక్రమం అనే విషయాన్ని మనం నియోజకవర్గాల్లో ఉన్న ప్రజాప్రతినిధులకు పార్టీ శ్రేణులకు తెలియజేయాల్సిన బాధ్యత మనపైనే ఉందన్నారు. కేవలం పార్టీ పంపించిన పాస్ ఉన్న వారికి మాత్రమే ఆహ్వానం ఉన్నదన్న విషయాన్ని అందరూ గమనించాలన్నారు. ఇప్పటి నుంచే పార్టీ నిర్దేశిరచిన ప్రతినిధులకు పాసులు 2

# బాల్క సుమన్ హద్దు మీరుతున్నావ్

- రాహుల్‌పై విమర్శించేంత అర్హత ఉందా
- జగ్రత్తగా మాట్లాడాలన్న ఎమ్మెల్యే జగ్గారెడ్డి



**హైదరాబాద్, ఏప్రిల్ 26 (అక్షర వెలుగు):** టీఆర్ఎస్ ఎమ్మెల్యే బాల్క సుమన్‌పై కాంగ్రెస్ ఎమ్మెల్యే జగ్గారెడ్డి నిప్పులు చెరిగారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేసీఆర్ చేసిన తెలంగాణ ఉద్యమం వెనక ఉన్నది కాంగ్రెస్ కాదా..? . ఉద్యమం మొదలు పెట్టిన ఇన్నారెడ్డి ఎటు పోయారు..? అని ఆయన ప్రశ్నించారు. బాల్క సుమన్‌కి ఏం తెలుసు చిన్న పిల్లగాడు.. తనను తాను ఎక్కువ ఊహించుకుంటున్నాడు.. అంటూ వ్యాఖ్యానించారు. గల్లీలో గోళీలు ఆడుకునే సుమన్.. ఎంపీ.. అయ్యాడుఎమ్మెల్యే అయ్యాడు.. తెలంగాణ ఉద్యమంలో ఉన్న ఇన్నరెడ్డి కనీసం కార్పొరేటర్ కూడా కాలేదని ఆయన అన్నారు. సుమన్ ఎమ్మెల్యే కాగానే ఉస్మానియా యూనివర్సిటీ పిల్లలు అంతా ఎమ్మెల్యే ఐనట్టా.. సోనియా..రాహుల్ గాంధీలు రాష్ట్రం ఇవ్వకపోతే కేసీఆర్ సీఎం అయ్యేటోడా.. అని ఆయన ప్రశ్నించారు. నువ్వేంటో అనేది ఆలోచించుకొని మాట్లాడు అంటూ హితవు పలికారు. రాహుల్ గాంధీ మీద మాట్లాడే అంతటి వాడివా..? రాహుల్ గాంధీ ఎందుకు క్షమాపణ చెప్పాలి .. నీ డిమాండ్ కి అర్థం ఉందా..? ఉస్మానియాలో విద్యార్థులు ఆత్మహత్య చేసుకునేటప్పుడు నీవెందుకు ఆపలేదు ఇంట్లో 2

జనం కోసం - మన అక్షరం
అక్షర వెలుగు
తెలుగు దిన పత్రిక
www.aksharavelugu.com
బుధ వారం | 27 | ఏప్రిల్ | 2022
www.aksharavelugu.com



## సంపాదకీయం

# ఉద్యమ దివిటీ ..కెసిఆర్ !

తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలోనూ..సాధించిన తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని పోవడంలోనూ ...దానిని దేశంలోనే ముందు వరసలో నిలబెట్టడంలోనూ టీఆర్ఎస్ దాని అధినేత కెసిఆర్ పోషించిన పాత్ర అన్నది ఓ చారిత్రాత్మక ఘట్టంగా నిలిచిపోయింది. సాహసాలు చేయదానికి, పోరాటాలకు బలమైన శరీరం కాదని, బలమైన వ్యూహం చాలు.. బక్కమనిషైనా బ్రహ్మాండాన్ని బద్దలు కొట్టొచ్చని నిరూపించింది మాత్రం కెసిఆర్ మాత్రమే.కెసిఆర్ అన్న మూడక్షరాలు తెలంగాణ గతిని మార్చాయి. తెలంగాణను ఉన్నతికి చేర్చేలా చేసింది. ఒక్క నిరంతర విద్యుత్ చాలు..కెసిఆర్ ఎంతటి దూరదృష్టితో ఉన్నారో తెలుసు కోవడానికి. విద్యుత్ అన్నది మొత్తం తెలంగాణ అభివృద్ధిని మార్చేసింది. పరిశ్రమల వాళు కంటినిండా నిద్ర పోతున్నారు. నిజానికి తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాలని సంకల్పించిన సమయంలో ఆయన ఎన్నో రాత్రులు...పగలు ..ఎందరో మేధావులు.. మరెందరో ఆశాజీవులను కలిసి చేసిన చర్చలు...వ్యూహాలు అనేకానేకం. ఆయనతో కలసి తిరిగిన వారికి మాత్రమే ఆయన ఎంతగా తపస్సు చేశారో ..తపన పడ్డారో తెలుస్తుంది. తెలంగాణ వస్తుందంటావా అన్న ప్రశ్నను వేస్తూ.. దానికి సమాధానాలు వింటూ..చేసిన అనేకా నేక చర్చలు..మేధోమథనం తరవాత..తెలంగాణ వస్తుంది..వచ్చి తీరుతుందన్న ధృఢ సంకల్పంతో బయలు దేరిన మహానాయకుడు మన కెసిఆర్. చీలికలు పేలికలుగా.. ఉన్న తెలంగాణ ఉద్యమ దీప్తిని కొనసాగిస్తున్న వారిని ఓ తాడులా పేని..దానినే ఛర్నాకోలాగా మార్చి చేసిన యుద్ధమే తెలంగాణ ఆవిర్భావం. ఎన్నెన్నో దారుల్లో చీలికలుగా ఉన్న తెలంగాణ నినాద ఉద్యమాలను ఏకం చేసి ముందుకు తీసుకుని వెళ్లడంలో చూపిన దార్శనికత కూడా ఘనత కేసీఆర్‌దే. ఎవరికి వారు గతంలో చెన్నారెడ్డి నుంచి చిన్నారెడ్డి వరకు అన్నరీతిలో ఉన్న తెలంగాణ ఉద్యమా ఆకాంక్షను దివిటెలా మార్చుకుని ముందుకుసాగిన ధీరుడిగా కెసిఆర్ నిలిచాడు. తెలంగాణ ఉద్యమమంటే కేవలం పదవుల కోసం లేదా.. బ్లాక్‌మెయిల్ చేసి పదవులు కొట్టేసేం దుకే అన్న ఆరోపణలను తిప్పికొట్టి అసలుసిసలు తెలంగాణ ఉద్యమాన్ని నిలబెట్టిన ఘనత కూడా కెసిఆర్‌దే. ఆనాడు చెన్నారెడ్డి, చిన్నారెడ్డి, ఇంద్రారెడ్డి ఇలా ఎందరో తెలంగాణ ఉద్యామాన్ని నెత్తికెత్తు కున్నా గమ్యాన్ని ముద్దాడకుండానే కాడిని వదిలేసి పారిపోయారు. అందుకే తెలంగాణ నినాదాం ఎవరు ఎత్తుకున్నా విమర్శలే తప్ప సానుకూలత లేని కాలమది. చంద్రబాబు కొలువులో డిప్యూటి స్పీకర్‌గా ఉంటూ ..పదవిని తృణప్రాయంగా విసిరి అవతల పారేసి వచ్చి..ఎత్తిన జెండాను దించకుండా గమ్యాన్ని ముద్దాడిని మహాయోధుడుగా కెసిఆర్ చరిత్ర చిరస్థాయిగా నిలిచిపోతుంది. ప్రజలు స్వచ్ఛందంగా ఉద్యమిం చే స్థాయికి తెలంగాణ ఉద్యామనికి రూపకల్పన చేసి..విమర్శలనే రాళ్లను పునాదులుగా చేసుకుని తెలంగాణ పోరుగడ్డపై విప్లవశంఖం ఊదిన కెసిఆర్ చరిత్ర అజరామరం. తెలంగాణ ఏర్పడి అప్పుడే 8 ఏళ్లు గడిచాయి. తెలంగాణ ఏర్పడడం..దానికి సారధిగా ఉద్యమనేతే ఉండడం అన్నది కలసివచ్చింది. సమస్యలు తెలిసిన వారికే పరిష్కారం చూపే అవకాశం ఉంటుంది. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను వందకు వందశాతం.. నెరవేర్చాలన్న లక్ష్యంతో రంగంలోకి దిగిన కెసిఆర్ అనేకానేక విప్లవాత్మక చర్యలు..కార్యక్రమాలతో తెలంగాణ దశదిశను మార్చారు. తెలంగాణ ప్రభుత్వం ముమ్మాటికీ రైతుపక్షపాతిగా వ్యవహరిస్తున్నది. ప్రజల్లో ఎలాంటి అపోహలకు తావులేని విధంగా కుండబద్దలు కొట్టినట్లు తమ వైఖరిని చెప్పడమే కాదు..చేసి చూపుతున్న నేతగా కెసిఆర్ నిలిచారు. ఇచ్చిన హామీలను అమలు చేస్తామని ప్రకటించారు. రైతుల అభివృద్ధి టీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమని స్పష్టంగా చెప్పడమే కాదు అందుకు అనుగుణంగా అనేకానేక కార్యక్రమాలను తీసుకున్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం చెప్పింది తప్పక చేస్తుందని నమ్మిక కల్పించారు. రాబోయే రోజుల్లో తెలంగాణను మిగులు విద్యుత్ రాష్ట్రంగా తీర్చిదిద్దు తామని చెప్పారు. ప్రజలకు, పారిశ్రామికవేత్తలు, రైతులకు విద్యుత్ రంగంలో ఎలాంటి బాధలు రానీయమని ఇచ్చిన హామీని నిలబెట్టారు. భూరికార్డులను వందశాతం ప్రక్షాళిస్తామని, నీటిపారుదలకు ప్రథమ ప్రాధాన్యమిస్తామని చెప్పడమే కాదు చేసి చూపారు. ఇండ్ల పథకంలో అక్రమాలు లేకుండా పకడ్బందీ విధానాన్ని అనుసరించి పేదలంతా ఆత్మ గౌరవంగా బతికేలా డబుల్ ఇళ్ల పథకాన్ని దేశంలో తెలంగాణలో మాత్రమే ఇస్తున్న ఘనత కూడా కెసిఆర్‌దే. కేంద ప్రభుత్వ ఆయుష్మాన్ భారత్ కన్నా మన ఆరోగ్యశ్రీ పథకమే అద్భుతమని నిరూపించారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ఆచరించిన, అనుసరించిన, అవలంబించిన అన్ని విధానాలను ప్రజలు ఆమోదించారు. అనంతరం తిరిగి అఖండ మెజార్టీ ఇచ్చి ఈ ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించారు. ఇంతటి విశ్వాసాన్ని తమ మీద ఉంచినందుకు అందుకు తగ్గట్లుగా హామీలను నెరవేర్చే బాధ్యతలను చిత్తశుద్దితో ముందుకు తీసుకుని వెళుతున్నారు. కేంద్రం అండ లేకున్నా అద్భుతప్రగతి సాధిస్తున్నారు. కేంద్రంలో ఇప్పుడు అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మనకు అదనంగా ఒక్క రూపాయి కూడా ఇవ్వడం లేదని చెప్పడం ద్వారా తొలి సారిగా బిజెపి తీరును ఎండగట్టారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ అనే రెండు పథకాలు దేశానికి ఇప్పుడు ఆదర్శంగా నిలిచాయి. ప్రాజెక్టులను రీ డిజైన్ చేసి..గోదదావరిని ఎగువ ప్రాంతాలకు తరలించే బృహత్తర కాళేశ్వరం ప్రాజెక్టుతో అసాధా÷-యాన్ని సుసాధ్యం చేసి చూపారు. ఇక కేంద్రం సాయం గురించి ఎప్పుడూ రచ్చే. కేంద్ర పన్నుల వాటాల్లో రావాల్సిన డెవల్యూషన్ ఫండ్స్ వాటా తప్ప అదనంగా ఒక్క రూపాయి రాలేదని పదేపదే చెబుతూనే ఉన్నారు. మొత్తంగా ఎత్తిన జెండా... బిగించిన పిడికిలి అన్నది కెసిఆర్‌కు ఇప్పుడు బాగా కలిసి వచ్చాయి. ఇదే స్ఫూర్తితో దేశ రాజకీయ ప్రక్షాళనకు కూడా దిగారు. హైదరాబాద్ జలదృశ్యంలో 2001, ఏప్రిల్ 27న ఉదయం 11 గంటలకు నాటి డిప్యూటీ స్పీకర్‌గగా ఉన్న కెసిఆర్ తన పదవికి రాజీనామాచేసి గులాబీ జెండాను ఎగురేశారు. ఈ రెండు దశాబ్దాలలో ఆయన చేసిన పోరాటం నిరుపమానం. ఆమన మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగారు. కెసిఆర్‌కు ఉన్న మంచి వాగ్ధాటి, సమస్యలపై అవగాహన, పోరాట పటిమ అన్నది రేపురేపు జాతీయ రాజకీయాల్లో కూడా పనికి వచ్చే అంశాలు. ఆయనకున్న భాషా పాండిత్యం కూడా జాతీయ రాజకీయాల్లో రాటుదేలాలా చేస్తుందనడంలో సందేహం లేదు. సమకాలీన రాజకీయాల్లో కెసిఆర్‌ను మించిన నేత లేదనడంలో అతిశయోక్తి కాదేమో. తెలంగాణను అద్భుతంగా తీర్చిదిద్దుతున్న క్రమంలో దేశ నాయకత్వం అందితే అంతకు పదింతలు దేశానికి సేవ చేసే సత్తా ఉన్న నేత కెసిఆర్. గులాబీ పార్టీ ద్విశాబ్ది ఉత్సవాలను జరుపుకుంటున్న వేళ దేశానికి కెసిఆర్ వేగుచుక్క అయితే అంతకన్నా భాగ్యం ఉండదు.

పృథ్విరాజ్ గోసుకొండ
ఎడిటర్

# మార్పు కోసం ఒక్క అడుగు మహాపాదయాత్ర 100 కిలోమీటర్ల మైలురాయి పూర్తి చేసుకున్న ఆప్ పార్టీ

## మహిళా కార్మికులతో నేత ఇందిరాశోభన్



**హైదరాబాద్, ఏప్రిల్ 26 (అక్షర వెలుగు):** మార్పు కోసం ఒక్క అడుగు అనే నినాదంతో మొదలు పెట్టిన ఆప్ మహాపాదయాత్ర 100 కిలోమీటర్ల మైలురాయిని పూర్తి చేసుకున్నట్టు ఆ పార్టీ నేత ఇందిరాశోభన్ తెలిపారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ట్యాంక్‌బండ్ నుంచి మొదలై, 12 రోజులుగా కొనసాగుతున్న మహాపాదయాత్రకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోందని అన్నారు. మంగళవారం ఉదయం 10 గంటలకు తొమ్మిదో రోజు పాదయాత్రలో భాగంగా ఎల్బీనగర్ నియోజకవర్గంలో పర్యటించారు. వివిధ కాలనీల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసు కున్నారు. కొత్తపేటలోని విక్టోరియా మెమోరి యల్ ఆర్ఫాన్ హోమ్‌ను సందర్శించిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. విక్టోరియా మెమోరియల్ ఆర్ఫాన్ హోమ్‌లో ఉన్న పిల్లలకు ఏ మాత్రం రక్షణ లేదని అన్నారు. విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి దీనిపై తక్షణమే స్పందించాలని కోరారు. హైదరాబాద్‌లోని వివిధ కాలనీల్లో అనేక సమస్యలు ఉన్నప్పటికీ ఎవరూ పట్టించుకునే పరిస్థితి లేదని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆమ్ ఆద్మీ పార్టీ మొదలుపెట్టిన పోరాటంలో అందరూ భాగ స్వాములు కావాలని కోరారు. తెలంగాణలోని నలుమూలల ప్రతి గడప గడపకూ ఆమ్ ఆద్మీ పార్టీ జెండా, ఎజెండాను ప్రజల్లోకి తీసుకు వెళ్లడమే పాదయాత్ర ముఖ్య లక్ష్యమని ఆమె ప్రకటించారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలన్న ఆప్ సంకల్పానికి ప్రజలు మద్దతు తోడవుతోంది చెప్పారు. కులం, మతం, వర్గాలకు అతీతంగా ఆమ్ ఆద్మీ పార్టీలో చేరేందుకు వివిధ పార్టీల నాయకులు, ఉద్యమ నేతలు, మేధావులు, విద్యావంతులు, విద్యార్థులు, మహిళలు ఆసక్తి చూపుతున్నారని అన్నారు. ప్రజలు ఇప్పటికైనా మేలుకొని, మార్పుకోసం ఆమ్ ఆద్మీ పార్టీతో కలిసి నడవాలని కోరారు. పాదయాత్ర చేయడం ద్వారా ప్రజల వాస్తవ సమస్యలు తెలుసుకునే అవకాశం వచ్చిందని తెలిపారు. స్థానికంగా కాలనీల్లో అనేక సమస్యలు ఉన్నా, వాటి గురించి పట్టించుకునే నాథుడే లేదని వాపోయారు. దీని కోసమేనా తెలంగాణ తెచ్చుకున్నదంటూ ఆమె ప్రశ్నించారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో సబ్బండ వర్గాలు ఆగమైపోయాయని, ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా పరిపాలన కొనసాగు తోందని విమర్శించారు. ఏడేళ్ల ప్రత్యేక రాష్ట్రంలో దోచుకోవడం, దాచుకోవడం తప్పా ప్రజలకు ఒరిగింది ఏమీ లేదని అన్నారు. రాష్ట్రం కోసం ప్రాణ త్యాగం చేసిన అమరుల కుటుంబాలను గుర్తించకుండా, వారిని అవమాన పరిచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ లో ల్యాండ్, సాండ్ మాఫియా రాజకీయాలను శాసిస్తున్నాయి, ఏడేళ్ల ప్రత్యేక రాష్ట్రపాలనలో అవినీతి, అక్రమాలు పెరిగి పోయాయి ఆందోళన వ్యక్తం చేశారు. విద్యా వ్యవస్థ పూర్తిగా ధ్వంసమైపోగా, ప్రజా రోగ్యాన్ని పూర్తిగా గాలికొదిలేశారని విమ ర్శించారు. ప్రత్యేక రాష్ట్రంలోనూ రైతులు, నిరు ద్యోగులు, నేతన్నల ఆత్మహత్యలు ఆగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణ పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని, ఉద్యమకారులు, ప్రజలు దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారని చెప్పారు. ప్రత్యేక రాష్ట్ర ఫలాలు కేవలం కేసీఆర్ కుటుంబానికి మాత్రమే దక్కాయని ఆరోపించారు. ప్రజా తెలంగాణ కోసం సబ్బండ వర్గాలతో మొదలైన పోరాటానికి ఆమ్ ఆద్మీ పార్టీ సంపూర్త మద్దతు ఇస్తుందని భరోసా ఇచ్చారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరాలంటే ఆప్‌ని ఆదరించాలని ఇందిరా శోభన్ కోరారు. ఎల్‌బీనగర్ నియోజక వర్గంలోని సిరిస్ రోడ్డు నుంచి మొదలైన పాదయాత్ర ఆ తర్వాత డాక్టర్స్ కాలనీ, జింకల బావి కాలనీ, భగత్ సింగ్ నగర్, కొత్తపేట హుడా కాలనీ, కొత్తపేట రోడ్డు, చైత్తపురి, పీ అండ్ టి కాలనీ, గడ్డి అన్నారం మీదుగా దిల్‌సుఖ్ నగర్ వరకు దాదాపు 16 కిలోమీటర్ల వరకు కొనసాగింది. తొమ్మిదో రోజు పాదయాత్రలో ఆమ్ ఆద్మీ పార్టీ పట్ల వివిధ కాలనీవాసులు చూపించిన ఆదరణకు ఆప్ నేత ఇందిరాశోభన్ ధన్యవాదాలు తెలిపారు. ఈ పాదయాత్రలో డాక్టర్ పప్పుల సుధాకర్, డాక్టర్ శలేంద్ర కుమార్, మాజిద్, సయ్యద్ గఫ్ఫర్ తదితర నేతలు, వాలంటీర్లు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గవర్నర్‌ను పదేపదే అవమానించడం తగదు

(మొదటి పేజి తరువాయి) తరచూ అవమానిస్తు న్నారన్నారు. సమ్మక్క సారలమ్మ జాతరకు గవర్నర్ వస్తే కలెక్టర్, ఎస్పీ లేకపోవడం అవమానకరమన్నారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులు దశల వారీగా వస్తాయన్నారు. తెలంగాణలో ఫీజు రియంబర్స్‌మెంట్ ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.టీఆర్ఎస్‌కు తెలంగాణ ప్రజలు బుద్ధి చెబుతారు. రాజ్యాంగంపై ప్రమాణం చేసిన కేసీఆర్, కేటీఆర్ దిగజారి మాట్లాడుతున్నారు. తెలంగాణ సమాజం అంతా గమనిస్తోంది. బీజేపీని తిట్టాలని టీఆర్ఎస్ అధిష్టానం ప్రోత్సహిస్తోంది. కేసీఆర్ మెప్పు కోసం టీఆర్ఎస్ నేతలు దిగజారి మాట్లాడుతున్నారు. కేసీఆర్ ప్రభుత్వంపై ప్రజలు తిరగబడే రోజు వస్తుందన్నారు. కరోనాను జయించే దిశగా భారత్ ఉంది. రాజకీయాలు, ప్రాంతాలకు అతీతంగా 112 వెనుకబడిన జిల్లాల అభివృద్ధిపై ప్రధాని దృష్టి పెట్టారు. ఘంటసాల శతాబ్ది ఉత్సవాలను కేంద్ర ప్రభుత్వం నిర్వహింబోతోంది. జులై 4న అల్లూరి 125వ జయంతిని ఏపీలో ఘనంగా నిర్వహిస్తామని అన్నారు. దీనికి ప్రధాని కూడా హాజరవుతారు. ఆగస్టు 15న 75వ స్వాతంత్య వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నాం. ఆరోజు దేశవ్యాప్తంగా ప్రతీ ఇంటా జాతీయ పతాకం ఎగరాలి.. జాతీయగీతం ఆలపించాలని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాను అన్నివిధాలా అభివృద్ధి చేస్తామన్నారు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి. జిల్లా అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయిస్తుందన్నారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా అధిగమించి.. ప్రజలను ఆదుకునేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. కేసీఆర్ మెప్పుకోసం టీఆర్ఎస్ నేతలు దిగజారి మాట్లాడుతున్నారన్నారు. కేసీఆర్ ప్రభుత్వంపై ప్రజలు తిరగబడే రోజు వస్తుందన్నారు. ఎమ్మెల్యే ఈటల రాజేందర్ తో కలిసి భూపాలపల్లి జిల్లాలో కిషన్ రెడ్డి పర్యటించారు .కేసీఆర్, కేటీఆర్ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారన్నారు ఎమ్మెల్యే ఈటల రాజేందర్. ముఖ్యమంత్రి పదవి చెప్పుతో సమానమన్న కేసీఆర్ తక్షణమే రాజీనామా చేయాలన్నారు. రాజ్యాంగంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ముఖ్యమంత్రికి పదవిలో కొనసాగే అర్హతలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ, విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని ఈటల మండిపడ్డారు. ఆర్టీసీ చార్జీల పెంపుపై బీజేపీ ఉద్యమిస్తుందన్నారు.

# హామీలను అమలు చేసిన ఘనత కెసిఆర్ దే

(మొదటి పేజి తరువాయి) భూరికార్డుల ప్రక్షాళన చేస్తామని చెప్పారు. ధరణి వెబ్‌సైట్‌లో భూముల వివరాలు పొందుపరిచారని తెలిపారు. 54 లక్షల మంది రైతులకు పాస్‌పుస్తకాలు అందించామన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వంపై మరోసారి విశ్వాసం ఉంచి అధికారం కట్టబెట్టినందున అందుకు అనుగుణంగానే సిఎం కార్యాచరణతో ఉన్నారని చెప్పారు. గత ప్రభుత్వాలు రైతులను నిర్లక్ష్యంగా వదిలేశాయని, వారిని ఆదుకున్నందుకే మళ్లీ ప్రజలు రైతులు తమకు ఎందుకు ఓటు వేస్తారని ప్రశ్నించారు. రైతుబీమా పరిహారం బాధిత కుటుంబాలకు కేవలం పదిరోజుల్లోనే అందుతున్నదని చెప్పారు. ప్రభుత్వ కార్యాలయాలకు తిరుగకుండా, పైరవీలు చేయకుండానే బాధిత కుటుంబాల ఖాతాల్లో పరిహారం సొమ్ము జమ అవుతున్నదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ అధికారులను కూడా నియమించలేదని మండిపడ్డారు. ఇదివరలో సర్వేయర్లు లేరు.. వ్యవసాయ విస్తరణాధికారుల వ్యవస్థను కూడా నిర్వీర్యంచేశారు. తెలంగాణలో రైతే రాజు అయ్యే పరిస్థితులు వచ్చాయని ఇప్పటికే పలువురు ప్రశంసించారని పేర్కొన్నారు. ధరణి వెబ్‌సైట్‌తో భూరికార్డుల ప్రక్షాళన పూర్తిచేసి దేశంలో భూరికార్డులకు కూడా రైతుబంధు, రైతుబీమా పథకాల మాదిరిగా మార్గదర్శకంగా నిలువబోతున్నామని తెలిపారు. ‹ష్ట్ర ప్రభుత్వ మొదటి ప్రాధాన్యం ఇరిగేషన్ అని, రానున్న మూడేండ్లలో కోటీ 25 లక్షల ఎకరాలకు నీరందించబోతున్నామని సీఎం కేసీఆర్ చేసిన ప్రకటన మరోమారు తమ ప్రభుత్వ చిత్తశుద్ధిని చాటిందని కడియం స్పష్టంచేశారు. సాగునీటి ప్రాజెక్టులపై ఇప్పటివరకు రూ.99 వేల కోట్లు ఖర్చుపెట్టామని, వచ్చే మార్చినాటికి మరో ఏడెనిమిది వేల కోట్లు ఖర్చవుతాయని చెప్పారు. ఆన్‌గోయింగ్ ప్రాజెక్టులు పూర్తిచేయడానికి రూ.లక్షా 17వేల కోట్లు ఖర్చు చేయబోతున్నామన్నారు. మనకు కేటాయించిన నీటివాటాను సంపూర్ణంగా వినియోగించుకునేలా ప్రణాళికలు అమలుచేస్తున్నామని చెప్పారు. ప్రకటించిన అన్ని హామీలు అమలుచేస్తామన్న కెసిఆర్ హామీ ఇందుకు నిదర్శనమని అన్నారు.

# టిమ్స్ దావఖనాలకు ముఖ్యమంత్రి కేసీఆర్ భూమిపూజ



(మొదటి పేజి తరువాయి) లక్షల మంది చనిపోతారని చెప్పారన్నారు. వైరస్‌లను మొత్తం మెకానిజం ప్రపంచంలో లేదని, కంట్రోల్ చేసే వైద్య విధానం ఉందన్నారు. వైద్య విధానాన్ని పటిష్టం చేసే విధానంలో మన రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందని, మానవీయకోణంతో చాలా కష్టపడి.. పోరాడి.. ఆరుదశాబ్దాలు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ కాబట్టి.. దీన్ని అన్ని రకాలుగా, అన్ని రంగాల్లో పటిష్ట పరిచేందుకు సరైన పద్ధతుల్లో ముందుకు తీసుకెళ్తున్నామని అన్నారు. ఈ రోజు మిగతా పార్టీలన్నీ రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ సభలు జరుపుతు న్నాయని, మనం మాత్రం కంటోన్మెంట్ సికింద్రాబాద్‌లో ఆరోగ్యానికి సంబంధించిన సభ పెట్టుకున్నా మన్నారు. ప్రభుత్వ దవాఖానాల్లో ఎవరు చనిపోయినా వారింటికి తీసుకెళ్లేలా వాహనాలు ఏర్పాటు చేశామని, 50, 60 వాహనాలను ఏర్పాటు చేయాలని సీఎస్‌కు ఆదేశాలిచ్చినట్లు పేర్కొన్నారు. వైద్య విధానాన్ని పటిష్ట పరిచే లక్ష్యంతో ముందుకెళ్తున్నామని, పేదరకం కారణంగా ప్రజలు వైద్యానికి దూరం కాకూడదని, హెచ్ఎండీఏ పరిధిలో 1.64కోట్ల జనాభా ఉందని సీఎం కేసీఆర్ అన్నారు. గాంధీ, ఉస్మానియా కాకుండా మరో నాలుగు ఆసుపత్రులు ఉండాలని నిర్ణయించామని, అన్ని రకాల వైద్య పరీక్షలు, శస్త్ర చికిత్సలు ప్రజలకు అందుతాయన్నారు. అల్వాల్‌లో మహిళల ప్రసూతి వింగ్ ఏర్పాటు చేస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించారు. ఈ మేరకు వైద్యశాఖకు సూచనలు చేశారు. హైదరాబాద్ నలుమూలలా వైద్యసేవలు ఉచితంగా అందుతాయని, హైదరాబాద్‌లో ఆరువేల పడకల ఆక్సిజన్ సౌకర్యం ఉందన్నారు. 1500 వరకు ఐసీయూ బెడ్స్ ఉండేలా ఆసుప్రతుల నిర్మాణం జరుగుతుందన్నారు. దోపిడీకి గురికాకుండా పేదలు ప్రభుత్వ దవాఖానాల్లో వైద్యసేవలు పొందాలన్నారు. నిమ్స్ ఆస్పత్రి స్థాయిని కూడా పెంచుతామని అన్నారు. ఈ ఆస్పత్రుల నిర్మాణంతో తెలంగాణలో పేదలకు మరింత చేరువలో వైద్య సేవలు ఉంటాయని ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్ రావు అన్నారు.హైదరాబాద్‌కు నలు దిక్కులా అందుబా టులో వైద్య సేవలు అందిస్తామని సీఎం కేసీఆర్ అన్నారు. గ్రామీణ ఆస్పత్రుల్లో పడకలు, సదుపాయాలు పెంచామన్న ఆయన.. హైదరాబాద్‌లోని ఆస్పత్రుల్లో ఆరు వేల పడకలు పెంచబోతున్నట్లు తెలిపారు. అంతేకాదు.. మృతదేహాల తరలింపునకు ప్రత్యేక అంబులెన్స్‌లు ఏర్పాటు చేయిస్తామని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారు. కొందరు మతం, కులం పేరుపై చిల్లర మల్లర రాజకీయాలు చేస్తున్నారని సీఎం కేసీఆర్ మండిపడ్డారు. మతం అనేది ఓ క్యాన్సర్ అని, ఆ క్యాన్సర్ బారిన పడితే ప్రమాదంలో పడిపోతామని, కాబట్టి అప్రమత్తంగా ఉండాలంటూ ఆయన పిలుపు ఇచ్చారు. కొన్ని మతాలకు చెందిన వారి దుకాణాల్లో కొనవద్దని కొందరు చెప్తున్నారు. కర్ఫ్యూలు, ఫైరింగ్‌లు పెడితే హైదరాబాద్‌కు ఎవరూ రారని సీఎం కేసీఆర్ వ్యాఖ్యానించారు. ఇలాంటి చిల్లర రాజకీయాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పరోక్షంగా బిజెపి రాజకీయాలను ఆయన హెచ్చరించారు. ప్రశాంతంగా అన్నికులాలు,మతాలతో ఉన్న దేశంలో చిచ్చు పెడుతున్నారని బిజెపిని పరోక్షంగా దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో మంత్రులు హరీష్ రావు, మల్లారెడ్డి, ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్యేలు. ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# రెండు వారాలుగా పెరుగుతున్న కరోనా కేసులు

(మొదటి పేజి తరువాయి) అయితే, ఢిల్లీ, హరియాణాలో పాజిటివిటీ రేటు 6.47 శాతం, 4.24 శాతానికి చేరుకున్నాయి. ఢిల్లీలో గత 24 గంటల్లో 1,011 కేసులు, హరియాణాలో 471 కేసులు వెలుగుచూశాయి. ఈ నేపథ్యంలో మరో 15- 25 రోజుల్లోపు ఢిల్లీ, హరియాణాల్లో ఇన్‌ఫెక్షన్ గరిష్ఠానికి చేరుకుంటుందని, వృద్ధిరేటు ఇప్పటికే క్షీణిస్తోందని ఇండియా కోవిడ్ ట్రాకర్ తాజాగా అంచనా వేసింది. కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ, ఇతర సంస్థలు కలిసి అభివృద్ధి చేసిన ఈ ట్రాకర్.. కొద్ది రోజుల నుంచి దేశవ్యాప్తంగా రోజువారీ వృద్ధి రేటు అదుపులోనే ఉందని తెలిపింది. గత కొన్ని రోజుల నుంచి జాతీయ స్థాయిలో రోజువారీ వృద్ధి రేటు సాధారణంగా ఉందని, ఓమిక్రాన్ వేవ్ అదుపులోకి రావడంతో కొంత ఊరట కలిగించే అంశమని విశ్లేషణలు చెబుతున్నాయి. మరో మూడు నాలుగు వారాల్లో మాత్రం ఢిల్లీలో ఇన్‌ఫెక్షన్ గరిష్ఠానికి చేరుతుందని పేర్కొంది. ఢిల్లీ, హరియాణాలతోపాటు కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు, ఉత్తర్ ప్రదేశ్, పశ్చిమ్ బెంగాల్‌లో ఇన్‌ఫెక్షన్ వృద్ధి రేటు ఆందోళకరంగా ఉందని కేంబ్రిడ్జ్ సెంటర్ ఫర్ హెల్త్ లీడర్‌షిప్ అండ్ ఎంటర్‌ప్రైజ్, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనమిక్ అండ్ సోషల్ రిసెర్చ్, ఇండియా హెల్త్ సిస్టమ్ ట్రాన్స్‌ఫార్మేషన్ పరిశోధకులు తెలిపారు. వీటితో పాటు మరో 14 రాష్ట్రాల్లో కోవిడ్ ఇన్‌ఫెక్షన్ పెరుగుతున్నా కానీ కేసులు ప్రస్తుతం తక్కువగానే ఉన్నాయని పేర్కొన్నారు. వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల మొత్తాన్ని తీసుకుంటే కేసుల వృద్ధి రేటు జాతీయ సగటుకు దగ్గరగా కనిపించినప్పటికీ ఇంకా గరిష్ఠానికి చేరుకోలేదని సూచిస్తోంది. 'క్షీణించడం ప్రారంభించిన తర్వాత రాబోయే మూడు నుంచి నాలుగు వారాల్లో వృద్ధి రేటు ఎక్కువగా ఉంటుంది.. ఈ కాలంలో రోజువారీ కేసులు పెరుగుతూనే ఉంటాయి' అని చెప్పారు.

# కెసిఆర్ పతనం మొదలయ్యింది

(మొదటి పేజి తరువాయి) పిలుపునిచ్చారు. జిల్లాలో చనిపోయిన రైతుల సాక్షిగా వరంగల్ జిల్లాకు అందరూ కదలిరావాలని అన్నారు. 42 లక్షల మంది కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం తీసుకున్నారని, ప్రతి బూత్ నుంచి 9 మంది సభకు తరలిరావాలని చెప్పారు. జిల్లా నలుమూలల నుంచి భారీగా తరలి వచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలు రేవంత్ రెడ్డిని కలిసేందుకు పోటీ పడ్డారు. మంత్రి పువ్వాడ అజయ్ కుమార్‌పై రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. మంత్రి పువ్వాడ ఓ సైకోనని, అతనికి రాబోయే రోజుల్లో ప్రజలే బుద్ధి చెబుతారని ధ్వజమెత్తారు. పువ్వాడ అక్రమాలపై సీబీఐ విచారణ జరపాలని రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈడీ కేసులు, కాంగ్రెస్ కార్యకర్తల మృతి, మమత కాలేజీలో అక్రమాలపై సీబీఐ విచారణ జరపాలని అన్నారు. దమ్ముంటే పువ్వాడే తనపై సీబీఐ విచారణ జరిపించాలని కోరాలని రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. బీజేపీ కార్యకర్త మంత్రి పువ్వాడ వేధింపులు తాళలేకే ఆత్మహత్య చేసుకున్నాడని రేవంత్ ఆరోపించారు. మంత్రి పువ్వాడ తమ కులాన్ని అడ్డంపెట్టుకొని రాజకీయాలు చేస్తున్నారని విమర్శించాడు. మంత్రి వల్ల కమ్మ కులానికి చెడ్డపేరు వస్తుందని, అతన్ని కులం నుంచి బహిష్కరించాలని కమ్మపెద్దలను రేవంత్ కోరారు. అయితే ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి మంగళవారం ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్ రసాభాసగా మారింది. కార్యకర్తల అతి ఉత్సాహంతో గందరగోళం నెలకొంది. రెండు వర్గాలుగా విడిపోయిన కార్యకర్తలు గుంపులు గుంపులుగా స్టేజీపైకి దూసుకెళ్లారు. దీంతో కార్యాలయం రెండు ద్వారాల అద్దాలు ధంసమయ్యాయి. పలువురు కార్యకర్తలకు గాయాలయ్యాయి. కార్యకర్తల తీరుపై రేవంత్‌రెడ్డి అసహనం వ్యక్తం చేశారు.

# మరోసారి ఉదారత చాటుకున్న సోనూసూద్..

(మొదటి పేజి తరువాయి) కోట్లు సేకరించడం అంటే సాధారణం కాదు. అందుకే విరాళాల ద్వారా మొత్తాన్ని సేకరించాలని ప్రచారం మొదలుపెట్టారు. స్నేహితుల ప్రోత్సాహంతో సోషల్ మీడియాలో చేపట్టిన విరాళా సేకరణకు మంచి స్పందన లభించింది. సోనూసూద్, అభిషేక్ బచ్చన్, మనోజ్ బాజ్పాయ్ వంటి బాలీవుడ్ ప్రముఖులు స్పందించిన.. తమ వంతు సాయం చేసేందుకు ముందుకొచ్చారు. అయితే, ఈ విషయంలో రియల్ హీరో సోనూసూద్ ఎక్కువ చొరవతీసుకున్నారు. ఇప్పటి వరకు వచ్చిన రూ.4కోట్ల విరాళాల్లో ఆయనదే సింహభాగం. అంతేకాదు ఆ చిన్నారి చికిత్స రూ.12కోట్లు సేకరించాలి. ఇంజెక్షన్ ఆలస్యంగా ఇస్తే ప్రభావశీలత తగ్గుతుందని విక్రాంత్, మీనాక్షి ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దాతలు పెద్దమనసుతో ముందుకువచ్చి తమబిడ్డ ప్రాణాలు కాపాడాలని అర్థిస్తున్నారు. ఇంతపెద్ద మొత్తం సేకరించడం కష్టమే అయినప్పటికీ అసాధ్యం మాత్రం కాదు. సోషల్ మీడియాలోనూ వీరికి మద్దతుగా పెద్దఎత్తున ప్రచారం జరుగుతోంది. స్పైనల్ మస్కులర్ గస్టులో పింప్రి-చించ్వాడ్‌లోని భోసారికి చెందిన వేదిక అనే పాప కూడా ఇదే వ్యాధితో బాధపడగా.. విరాళాల ద్వారా ఆమె తల్లిదండ్రులు డబ్బులు సేకరించి, ఇంజెక్షన్ తెప్పించారు. అయితే, వారిని దురదృష్టం వెంటాడింది. ఇంజెక్షన్ ఇచ్చినా పాప ప్రాణాలు నిలబడలేదు.

అందినవో, లేవో చెక్ చేసుకోవాల్సిన బాధ్యత

# జెండా పండుగలో అంతా పాల్గొనాలి

(మొదటి పేజి తరువాయి) ఎమ్మెల్యేలపైన ఉందని.. ఈ అంశానికి సంబంధించి ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే వెంటనే పార్టీని సంప్రదించాలన్నారు. దీంతోపాటు సరైన సమయానికి రేపు 9 గంటలకు సభ ప్రాంగణానికి చేరుకునేందుకు అవసరమైన రవాణా, వాహన సదుపాయాలకు సంబంధించి కూడా ఏర్పాట్లను ఒకసారి పర్యవేక్షించాలని ఆదేశించారు. ఇక హైటెక్స్ ప్రాంగణానికి 9 గంటల లోపల చేరుకొని, తమ రిజిస్ట్రేషన్ కార్యక్రమాలను పూర్తి చేసుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరు గులాబీ దుస్తులను ధరించి రావాలి. 10 గంటల లోపల సమావేశమందిరంలో ఆసీనులు కావాలి. పార్టీ సమావేశం ప్రారంభమైన 10 గంటల నుంచి కార్యక్రమం ముగిసేంతవరకు సభా కార్యక్రమాలకు క్రమశిక్షణతో హాజరు కావాలి. సమావేశం లో పార్టీ తరఫున ప్రతిపాదించే తీర్మానాలకు సంబంధించిన ప్రతులను సభకు హాజరైన ప్రతినిధులకు ఇచ్చే బ్యాగ్‌లో ఉంచడం జరుగుతుంది. తీర్మానాలకు సంబంధించిన అంశాలపై జరిగే సభా కార్యక్రమాలు అత్యంత ముఖ్యమైనవి. ప్రస్తుతం రాజకీయంగా ప్రతిపక్షాలు లేవనేత్తే వివిధ రకాల ప్రశ్నలకు ఇందులో సమాధానం దొరుకుతుంది. సీఎం నాయకత్వంలో వివిధ అంశాలపై దిశానిర్దేశర జరుగుతుంది. ప్రతినిధులు తిరిగి వెళ్లిన తర్వాత తీర్మానాలకు సంబంధించిన చర్చను తమ

ఉన్నవ..పక్కనే ఉన్నావా..ఎక్కడైనా

# బాల్క సుమన్ హద్దు మీరుతున్నావ్

(మొదటి పేజి తరువాయి) పడుకున్నావా..? డెడ్ బాడీ ల మీద నువ్వు ఎమ్మెల్యే ..ఎంపీ అయ్యావు.. కోటీశ్వరుడివి కూడా అయ్యావు. వాళ్ళ డెడ్ బాడీలా మీద రాహుల్ గాంధీ ప్రధాని అయ్యాడా..? అని ఆయన ప్రశ్నించారు. వాళ్ళ శవాల మీద కేసీఆర్ సీఎం కొడుకు మంత్రిబిడ్డ. ఎంపీ.. అల్లుడు మంత్రి అయ్యారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వాళ్ళ శవాల మీద నువ్వు కూడా సెటిల్ అయ్యావన్నారు. ఆత్మహత్యే చేసుకున్న కుటుంబాలు? తెలంగాణ సెటిల్

# రేవంత్ సవాల్‌ను స్వీకరిస్తున్నా...

(మొదటి పేజి తరువాయి) స్పందించారు. మమతా కాలేజీపై చేస్తున్న ఆరోపణలపై ఎలాంటి విచారణ అయినా చేసుకోవచ్చని తెలిపారు. తాను ఏ విచారణకు అయినా సిద్ధమేనని వెల్లడించారు. భూములు కబ్జా చేశానని తనపై ఆరోపణలు చేస్తున్నారని, సీబీఐతోనైనా విచారణ చేయించుకోవచ్చని సూచించారు. రేవంత్ రెడ్డి ఒక ఐటమ్ అని మంత్రి పువ్వాడ ధ్వజమెత్తారు. ఓటుకు నోటు కేసులో చిప్పకూడు తిని వచ్చిన నువ్వా.. నా గురించి మాట్లాడేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మ్యాచ్ ఫిక్సింగ్‌లు చేస్తూ రాజకీయాలు చేస్తున్నాడని, సుపారీ ఇచ్చి పీసీసీ తెచ్చుకున్నాడని రేవంత్‌పై మండిపడ్డారు. అలాగే ఈనెల 29 తర్వాత సాయి గణేష్ ఘటనపై మాట్లాడుతానని.. కోర్టులో ఉంది కాబట్టి దాని గురించి ఇప్పుడు మాట్లాడలేను అన్నారు. ఇదిలావుంటే ఖమ్మం వేదికగా రేవంత్‌రెడ్డి అబద్దాలు ప్రచారం చేస్తున్నారని మంత్రి కొప్పుల ఈశ్వర్ మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రతి పంటను కొంటున్నామన్నారు. రేవంత్ మాటలను నమ్మటానికి ప్రజలు పిచ్చివాళ్లు కాదన్నారు. హుజూరాబాద్‌లో పార్టీని తాకట్టుపెట్టిన రేవంత్ పీసీసీ చీఫ్‌గా ఎలా ఉంటున్నారోనని వ్యాఖ్యానించారు. బీజేపీతో కాంగ్రెస్‌ది ఢిల్లీలో శత్రుత్వం, రాష్ట్రంలో స్నేహమన్నారు.

# పోలీస్ ఉద్యోగ నోటిఫికేషన్ సరే

(మొదటి పేజి తరువాయి) అంశంలో అధికార పార్టీని నిలదీస్తున్నారు ఈ క్రమంలో .రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు భాజపా రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ బహిరంగ లేఖ రాశారు. పోలీసు శాఖలో ఉద్యోగ నోటిఫికేషన్ల జారీ నేపథ్యంలో.. మిగతా శాఖల్లో పోస్టుల భర్తీ ఎప్పుడంటూ లేఖలో ప్రశ్నించారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీల భర్తీకి జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. కాలయాపన లేకుండా అన్ని ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు ఇవ్వాలన్నారు. పోలీసు శాఖ నోటిఫికేషన్ జారీ నేపథ్యంలో.. మిగతా 63,425 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లు ఎప్పుడిస్తారని ప్రశ్నించారు. 8 ఏళ్ల తెరాస పాలనలో కేవలం పోలీసుల పోస్టులే భర్తీ చేస్తున్నారని వ్యాఖ్యానించారు. ఇతర శాఖల్లోని ఖాళీల భర్తీని ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. నియంత పాలనకు అడ్డురాకూడదనే పోలీసుల పోలీస్టుల భర్తీ అని సంజయ్ పేర్కొన్నారు.ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ప్రభుత్వం సత్వరమే చర్యలు తీసుకోవాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. మూడున్నరేళ్లలో ఒక్కో నిరుద్యోగికి రూ.1.20 లక్షల భృతి చెల్లించాలని అన్నారు. ఒప్పంద, పొరుగు సేవల సిబ్బందిని క్రమబద్ధీకరించాలని కోరారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీల భర్తీకి జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గ కేంద్రాల్లో ప్రభుత్వం శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలన్న బండి సంజయ్.. కాలయాపన లేకుండా ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు ఇవ్వాలని విన్నవించారు.

# మైనర్ బాలికను అత్యాచారం చేసిన భన్నయ్యను శిక్షించాలి



**మెదక్, ఏప్రిల్ 26 (అక్షర వెలుగు):** మెదక్ జిల్లా అందోల్ నియోజకవర్గం పరిధి టేక్మాల్ మండల్ పాల్వంచ గ్రామంలో మైనర్ బాలికపై అత్యాచారం చేసిన భన్నయ్య అనే వ్యక్తి అతనిపై కేసు పెట్టి రిమాండ్ చేయగా భన్నయ్య అనే వ్యక్తి టిఆర్ఎస్ లో కొనసాగుతుండగా మైనర్ బాలికపై అత్యాచారం చేసిన టిఆర్ఎస్ నాయకులు అతనిని వెనుక వేసుకు వచ్చి ఎమ్మెల్యే కాంతి కిరణ్ అనుచరుడు అయినా భన్నయ్య టిఆర్ఎస్ నాయకుడు కాదని ఇప్పుడు అతను కాంగ్రెస్ నాయకుడు అని వాళ్లు ఆరోపిస్తున్నారు అని మండల కాంగ్రెస్ అధ్యక్షులు నిమ్మ రమేష్ అన్నారు. కంది భన్నయ్య టిఆర్ఎస్ నాయకుడు అని తెలంగాణ వచ్చినప్పటినుంచి తెలంగాణ పార్టీకి చెందిన వాడని జిల్లాస్థాయి రాష్ట్రస్థాయి అరెస్ట్ అయిన సందర్భాలు కూడా ఉన్నాయని రెండువేల సంవత్సరంలో రచ్చబండ కార్యక్రమం కి వెళ్తే కార్యక్రమాలు జరగకుండా అధికారులు వాహనాలపై కోడిగుడ్లు రాళ్లు కొట్టారని నిమ్మ రమేష్ ఆరోపిస్తూ టిఆర్ఎస్ పార్టీ వాళ్ళు భన్నయ్య టిఆర్ఎస్ పార్టీ కాదని చెప్పుకోవడం సిగ్గుచేటని బట్ట కాల్చి మీద వేయడం అంటే ఇదేనని ఆయన ఆరోపించారు భన్నయ్య కాంగ్రెస్ పార్టీ అయితే సాక్షాలు చూపించాలని రమేష్ ఆరోపిస్తూ లేదంటే భన్నయ్య టిఆర్ఎస్ నాయకుడు అని మేము రుజువు చేస్తామని ఆయన తెలిపారు పార్టీలకతీతంగా కాకుండా మైనర్ బాలికకు న్యాయం చేయకుండా ఏదో ఏదో మాట్లాడడం న్యాయం కాదని ఆయన తెలియజేశారు బన్నీ అయ్యాను ఒకరేమో మా టిఆర్ఎస్ పార్టీ వాడే అన్ని తెలియజేసి కూడా మరికొందరు టిఆర్ఎస్ పార్టీ వాడు కాదని అంటున్నారు వాళ్లది వాళ్లకు కూడా తెలియడం లేదు ఇంకొక రేపు కాంగ్రెస్ పార్టీ అని అనడం సిగ్గుచేటు అని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్ గారు తెలియజేశారు రాబోయే కాలంలో తాము రాము తెలిసి వేరే వాళ్ళ పై బురద జల్లడం సరికాదని తెలిపారు మైనర్ బాలికకు అన్యాయం చేయడం సరి కాదని మల్లేశం తెలియజేశారు ఇందులో భాగంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు నిమ్మ రమేష్ సాగర్. రాజా గౌడ్ . భక్తుల కిషోర్ సర్వాని సరోజ మల్లేశం .రాజు రమేష్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# రాహుల్ గాంధీ కాకతీయ యూనివర్సిటీని సందర్శించాలి



**వరంగల్, ఏప్రిల్ 26 (అక్షర వెలుగు):** కాకతీయ యూనివర్సిటీ క్యాంటీన్ ఆవరణంలో విద్యార్థి నిరుద్యోగ విద్యార్థులు నిర్వహించిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పార్ట్ టైం లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సోల్తి కిరణ్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ ఈనెల ఆరవ తేదీన వరంగల్‌లో నిర్వహించబోయే రైతు సందర్శన సభకు విచ్చేస్తున్న రాహుల్ గాంధీ కాకతీయ యూనివర్సిటీ కూడా సందర్శించి ఇక్కడ విద్యార్థులతో ఉద్యోగ సంఘాలతో ఉద్యోగులలో ముఖా ముఖి చర్చా కార్యక్రమం నిర్వహించి కాకతీయ యూనివర్సిటీ విద్యార్థుల మరియు ఉద్యోగ సంఘాల ఉద్యోగుల సమస్యలపై స్పందించాలని వారి సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేయాలని కోరుతూ తమ సందేశాన్ని విద్యార్థులకు యువతకు ఇవ్వాలని కోరారు రాష్ట్ర అధిష్టానం అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి మరియు జిల్లా అధిష్టానం కూడా కల్పించుకుని రాహుల్ గాంధీ గారిని కచ్చితంగా కాకతీయ యూనివర్సిటీకి తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సోల్తి కిరణ్ గౌడ్ కోరారు అదేవిధంగా యూనివర్సిటీలోని విద్యార్థి సంఘాల నాయకులు ఉద్యోగ సంఘాల నాయకులు విద్యార్థిని విద్యార్థులు జాక్ నాయకులు అందరూ కూడా రాజకీయాలకతీతంగా రాహుల్ గాంధీ రావడానికి తమ సహకారం అందించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ అధ్యాపకులు మధుకర్ విద్యార్థి నిరుద్యోగ జేఏసీ నాయకులు రాకేష్, కృష్ణ గౌడిశాల నాగరాజు. బోయ ప్రవీణ్, జెట్టి లక్ష్మణ్, జడల సురేష్, జీవన్, ప్రతాప్, విష్ణు, విజయ్, అమర్, మహేందర్, రమేష్ మొదలగు విద్యార్థి నిరుద్యోగులు పాల్గొన్నారు.

# విద్యుత్ స్తంభంపై డ్రైవర్ అనుమానాస్పద స్థితిలో మృతి



**మెదక్, ఏప్రిల్ 26 (అక్షర వెలుగు):** మెదక్ జిల్లా అందోల్ నియోజకవర్గం పరిధి టేక్మాల్ మండల్ లో సోలార్ ప్లాంట్‌లో పని చేసే వ్యక్తి అర్ధరాత్రి అనుమానస్పద స్థితిలో విద్యుత్ స్తంభానికి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్తంభం పైకి ఎక్కి ఉరివేసుకోవడంతో కుటుంబ సభ్యులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఆందోల్ మండలంలో కలకలం సృష్టించిన ఈ ఘటన దానంపత్తి శివారులో సోమవారం ఉదయం వెలుగు చూసింది. పోలీసుల కథనం ప్రకారం.. మెదక్ జిల్లా టేక్మాల్ కు చెందిన పొట్టి బాలరాజు (25) పాల్వంచ సోలార్ ప్లాంట్‌లో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఆదివారం అర్ధరాత్రి వరకు సోలార్‌లో పనిచేసి, ఆ తర్వాత కనిపించకుండా పోయాడు. సోమవారం ఉదయం దానంపల్లి శివారులో విద్యుత్ స్తంభానికి ఉరితో వేలాడుతుండగా గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని కిందకు దింపి, జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడు ఎవరన్న విషయం తెలుసుకునేందుకు పోలీసులు వాట్సాప్ గ్రూపుల్లో షేర్ చేయడంతో టేక్మాల్‌కు చెందిన వ్యక్తిగా తేలింది. దీంతో మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. కుటుంబ సభ్యులు జోగిపేట పోలీస్ స్టేషన్ చేరుకుని మృతిపై అనుమానాలు ఉన్నాయని, సోలార్‌లో పనిచేసే వారే హత్య చేసి ఉంటారని మృతుడి అన్న పొట్టి శంకర్ పోల అన్నారు.

# దళిత విభాగం కాంగ్రెస్ పార్టీ పోస్టర్ విడుదల



**వరంగల్, ఏప్రిల్ 26 (అక్షర వెలుగు):** వరంగల్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ గ్రౌండ్ లో జరిగే రైతు సంఘర్షణ బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ నాయకులు అతిరథమహారథులు రాహుల్ గాంధీ విచ్చేయుచున్న సందర్భంగా 22న జరిగే సభ, దళిత విభాగం రాష్ట్ర అధ్యక్షులు నగర గారి ప్రీతం దళిత విభాగం పక్షాన పోస్టర్ విడుదల చేయడం జరిగింది. ఇందులో భాగంగానే నేడు వర్ధన్నపేట నియోజకవర్గం కేంద్రమైన వర్ధన పేట మండల కేంద్రంలో లో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం వరంగల్ జిల్లా చైర్మన్ నరుకుడు వెంకటయ్య దళిత కాంగ్రెస్ పార్టీ పక్షాన పోస్టర్ విడుదల చేయడం జరిగింది ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ ల వర్గాలవారు కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉన్నారు 1973లో ఎస్సీ ఎస్టీలకు వ్యవసాయం చేసుకోవడానికి వ్యవసాయ భూములు ఇచ్చి సాగు చేసుకోవడానికి జీవన దార బావి లిచ్చి పెట్టుబడికి బ్యాంకులను జాతీయం చేయడం జరిగింది అదేవిధంగా ఉండడానికి ఇండ్ల ప్లాట్లు ఇచ్చి ఇల్లు కట్టించడం జరిగింది ఎస్సీ ఎస్టీల పిల్లల చదువుకొనుటకు సాంఘిక సంక్షేమ హాస్టల్ ను ప్రవేశపెట్టడం వలన సమాజంలో నేడు గౌరవంగా తిరుగుతున్నాము ఇదంతా కాంగ్రెస్ పార్టీ వల్లనే మనకంటూ గుర్తింపు పొంది నామ్ కనుక మే నెల 6వ తేదీన వరంగల్ లో జరగబోయే రైతు సంఘర్షణ సభను విజయవంతం చేయాలని కోరుచున్నాం ఈ కార్యక్రమంలో దళిత విభాగం మండల పార్టీ అధ్యక్షులు మల్లె పాక సమ్మయ్య వర్ధన్నపేట ఎస్సీ విభాగం అధ్యక్షులు చెరువు పెల్లి బాబు కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రధాన కార్యదర్శి కొండేటి బాలకృష్ణ మండల నాయకులు బెజ్జం పాపారావు కొండేటి సాయిలు ఎల్లికట్ట సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# కొమ్ము సాయి కుమార్ కుటుంబాన్ని శ్రీనివాస్ రెడ్డి పరామర్శ



**మెదక్, ఏప్రిల్ 26 (అక్షర వెలుగు):** మెదక్ జిల్లా చేగుంట మండల్ ఇబ్రహీంపూర్ గ్రామంలో చాకలి కుంటలో కొమ్ము బాబు కొడుకు ఈతకు వెళ్లి 15 సంవత్సరాల కొమ్ము సాయి కుమార్ మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకొని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు చౌదరి, శ్రీనివాస్, మటన్ రాజు, చాకలి కుమార్, గడిల రాజు, వడ్ల నవీన్, కాశబోయిన శ్రీనివాస్, చేగుంట మండల్ ఫిషర్మెన్ అధ్యక్షుడు సోమ వెంకటేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో సేవలు భేష్ : మంత్రి జి. కిషన్ రెడ్డి



**జయశంకర్ భూపాలపల్లి, ఏప్రిల్ 26 (అక్షర వెలుగు):** రేగొండ ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో సేవలు భేషుగ్గా ఉన్నట్లు, కార్పొరేట్ ఆసుపత్రి సదుపాయాలు ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో ఉండడం ఇక్కడి ప్రజల అదృష్టమని కేంద్ర పర్యాటక, సాంస్కృతిక, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి అన్నారు.కేంద్ర మంత్రి జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పర్యటించారు. పర్యటనలో భాగంగా రేగొండ మండల కేంద్రంలోని ప్రాధమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రోగులకు అందిస్తున్న సేవలపై వైద్యులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రంలోని డ్రెస్సింగ్, ఇంజక్షన్ గది, టీకాల గది, ల్యాబ్, ఇన్ పేషంట్ విభాగం, లేబర్ రూమ్ లను పరిశీలించారు. ప్రతి విభాగంలో ఉన్న పరికరాలు, సిబ్బంది వివరాలు, చేపడుతున్న సేవల గురించి తెలుసుకున్నారు. చికిత్స కోసం వచ్చిన రోగులతో అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. నెల్లూరు నుండి వలస వచ్చి, కూలి పనులకు వెళుతున్న కుటుంబంలోని శ్రీరాం అనే పిల్లవాడిని చదువు విషయమై అడగగా, చదువు మానివేసినట్లు జవాబు ఇవ్వడంతో, పిల్లవాని అమ్మమ్మ అంజమ్మను పిల్లవానిని చదివించాలని, ప్రభుత్వ హాస్టళ్లలో ఉచిత విద్య, భోజనం, వసతికల్పన ఉన్నట్లు తెలిపారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విద్య వైద్యం ఉపాధి కార్యక్రమాలలో పురోగతిలో భాగంగా ప్రధాని నరేంద్రమోడి సూచన మేరకు ఎంపిక చేసిన వెనుకబడిన జిల్లాలు ఆస్పిరేషన్ జిల్లాల కార్యక్రమ అమలుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఇందులో భాగంగా కార్యక్రమ అమలు తీరును ప్రధాని ఆదేశాల మేరకు క్షేత్ర స్థాయిలో పరిశీలనకు వచ్చినట్లు మంత్రి తెలిపారు. జిల్లా యంత్రాంగాన్ని ప్రోత్సహించి, వారికి లక్ష్యం దిశగా కార్యోన్ముఖులను చేయాలని ప్రధాని ఆదేశించినట్లు ఆయన అన్నారు. ప్రపంచంలో కరోనా వారియర్స్ ని గుర్తించింది భారత దేశం ఒక్కటేనని, వారికి ఇన్సూరెన్స్ కల్పించడం, జ్యోతులు వెలిగించడం, విమానాలతో ప్రభుత్వ ఆస్పత్రులపై పూల వర్షం కురిపించడం చేశామన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉచితంగా కరోనా వ్యాక్సిన్ ఇస్తున్నట్లు, మొదటి, రెండో విడత వ్యాక్సినేషన్ పూర్తయినట్లు, త్వరలో 5-12 సంవత్సరాల పిల్లలకు వ్యాక్సినేషన్ కి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు ఆయన అన్నారు. కరోనా 4వ వేవ్ రాకుండా ప్రభుత్వ యంత్రాంగానికి సహకరించాలన్నారు. ప్రపంచంలో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి, శక్తిశాలి దేశంగా భారత దేశం రూపుదిద్దుకోవాలని ఆయన అన్నారు. సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు అందే విధంగా అందరూ కలిసికట్టుగా పనిచేయాలన్నారు. ఆదర్శ ప్రాధమిక ఆరోగ్య కేంద్రంగా తీర్చిదిద్దినందుకు జిల్లా కలెక్టర్, వైద్య సిబ్బందిని ఈ సందర్భంగా మంత్రి అభినందించారు. అనంతరం కేంద్ర మంత్రి పాండవులగుట్టను సందర్శించారు. పాండవుల గుట్ట ప్రాధాన్యత, ప్రాముఖ్యతను జిల్లా అటవీ శాఖ అధికారిణి లావణ్య మంత్రికి వివరించారు. రాష్ట్రంలో 8 ప్రాంతాలు మాత్రమే పురావస్తు శాఖ పరిధిలో ఉన్నాయని, పాండవుల గుట్టను శాఖ ఆధీనంలో తేవడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. పురావస్తు శాఖ పరిధిలోకి వస్తే, నిధులు వస్తాయని, గొప్ప పర్యాటక ప్రదేశంగా అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు.జిల్లా పర్యటనకు వచ్చిన కేంద్రమంత్రి రేగొండ ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వద్ద పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఆరోగ్య కేంద్రంలో మొక్కలు నాటి, నీరు పోశారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి వెంట జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, జిల్లా ఎస్పీ జె. సురేందర్ రెడ్డి, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్, అదనపు కలెక్టర్ దివాకర, డిఎఫ్ఒ లావణ్య, పురావస్తు శాఖ సర్వే సంచాలకులు స్మిత, జిల్లా వైద్య, ఆరోగ్యాధికారి డా శ్రీరామ్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి సామ్యూల్, అధికారులు తదితరులు ఉన్నారు.

# మైనర్ బాలికపై అత్యాచారం జరగడం దురదృష్టకరం దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాం



**మెదక్, ఏప్రిల్ 26 (అక్షర వెలుగు):** జిల్లా టేక్మాల్ మండలంలోని పాల్వంచ గ్రామంలో మైనర్ బాలిక పై అత్యాచారం జరగడం దురదృష్టకరం, బాధితురాలికి అండగా మేము ఉంటాం అన్నారు మండల టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అవినాష్ కుమార్, ఇలాంటి సున్నితమైన విషయంలో రాజకీయం చేయడం ఎమ్మెల్యే గారి అనుచరుడని వక్రీకరించి రాయడం సింగుమాలిన చర్య, సంఘటనకు సంబంధించి నిజానిజాలు వివరిస్తు బాధిత కుటుంబానికి న్యాయం జరిగేల కథనం ఉండాలి అని అన్నారు ఇలాంటి సున్నితమైన విషయాన్ని రాజకీయం చేయడం రాజకీయకోణంలో చూడటం సరికాదు. కొందరు వ్యక్తులు పనికట్టుకొని ఇలాంటి చిల్లర చేష్టలు చేస్తు నియోజకవర్గంలో ఎక్కడ ఏ సంఘటన జరిగిన ఎమ్మెల్యే గారికి అపదిస్తాం అంటే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయిలు. సర్దార్. మల్లేశం హనుమగౌడు తది తరులు పాల్గొన్నారు.

# అశ్వరావుపేట మాజీ శాసనసభ్యులు తాటి వెంకటేశ్వర్లుని పరామర్శించిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు



**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 26(అక్షర వెలుగు):** బూర్గంపాడు మండలం అశ్వారావుపేట మాజీ శాసనసభ్యులు తాటి వెంకటేశ్వర్లు కుమార్తె మహాలక్ష్మి ఇటీవల కొన్ని రోజుల క్రితం మరణించడంతో మృతి పట్ల సారపాక లోని తాటి నివాసానికి చేరుకొని మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు, అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పిన తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రివర్యులు పువ్వాడ అజయ్ కుమార్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు.ఈ కార్యక్రమంలో భద్రాచలం నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తెల్లం వెంకట్రావు బూర్గంపాడు మండల టిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అనాథ బిడ్డకు ఆర్థిక సహాయం చేసిన పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



**పరిగి, ఏప్రిల్ 26 (అక్షర వెలుగు):** ఎమ్మెల్యే నివాసం లో మహమ్మదాబాద్ మండల పరిధిలోని మంగపేట తండా వాసి రాహుల్ కు ఉన్నత చదువు చదవడానికి ఆర్థికంగా ఇబ్బందిగా ఉందని ఎమ్మెల్యే దృష్టికి రావడంతో ఈ రోజు వారికి రూ 30 వేలు ఆర్థిక సహాయం చేసిన పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..చదువులో బాగా రాణించాలని, ఆర్థికంగా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో మంగం పేట సర్పంచ్, తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు



**నాగార్జునసాగర్, ఏప్రిల్ 26(అక్షర వెలుగు):** సాగర్ బి సి స్కూల్ లో మంగళవారము సరస్వతీ దేవి కి ప్రత్యేక పూజలుఘనంగా నిర్వహించారు. ఇంటర్మీడియట్ పరీక్షలకు సంబంధించి హాల్ టికెట్స్ రావడంతో బీసీ గురుకులం ప్రిన్సిపాల్ రజినీకాంత్ ఆధ్వర్యంలో విద్యార్థులు సరస్వతీ దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏటీపీ చంద్రమౌళి కృష్ణమూర్తి ఇతర అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# సాహసం రాష్ట్ర అధ్యక్షుడు ముప్పారం ప్రకాష్ కమిటీ ఆధ్వర్యంలో మతోన్మాద దిష్టిబొమ్మ దగ్ధం



**మెదక్, ఏప్రిల్ 26 (అక్షర వెలుగు):** యూనిటీ ఆఫ్ దళితుల ఆధ్వర్యంలో మతోన్మాద దిష్టిబొమ్మ ను దగ్ధం మెదక్ జిల్లా అంబేడ్కర్ సెంటర్లో యూనీటి ఆఫ్ మాల మెదక్ జిల్లా సాహసం రాష్ట్ర అధ్యక్షులు ముప్పారం ప్రకాష్ కమిటీ ఆధ్వర్యంలో మతోన్మాద, కులోన్మాద శక్తుల ఆగడాలకు, హత్యారాజకీయాలకు వ్యతిరేకంగా మతోన్మాద దిష్టి బొమ్మను దగ్ధం చేయటం జరిగింది. ఈ సందర్భంగా కందుల ఉపేందర్ మాట్లాడుతూ మన భారత దేశం మత ప్రసక్తి లేని లౌకిక రాజ్యం అని, అన్ని మతాలు, కులాలు, వర్గాలకు చెందినవారు ఐక్యంగా సోదరభావంతో ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతి యుతంగా జీవిస్తుండగా, కొందరు మత, కుల ఉన్మాదులు ప్రశాంతంగా ఉన్న ఖమ్మం జిల్లాలో గత కొన్ని రోజులుగా మత పరమైన విద్వేషాలు రెచ్చగొట్టడం, అన్నదమ్ములుగా, సోదర భావంతో కలసి మెలసి ఉంటున్న బలహీనవర్గాలను చీల్చి, తమ స్వార్ధ రాజకీయాలకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటూ, జాతి విచ్ఛిన్నానికి ప్రయత్నం చేయడం దేశానికి, లౌకిక ప్రజాస్వామ్య వ్యవస్థకు పెనుప్రమాదం తలపెడుతున్నారని, దీన్ని సాగనీయమని బలహీన వర్గాలము ఐక్యంగా ఎదుర్కొంటామని యూనీటి ఆఫ్ మాల జిల్లా కమిటీ అధ్యక్షులు కందుల ఉపేందర్, ప్రధాన కార్యదర్శి గుమ్మడి కనకరాజు హెచ్చరించారు. ఈ జిల్లాలో మంత్రి వర్యులు అనేక అభివృద్ధి పనులు చేస్తుండగా దానిని సహించలేని నాయకులు ఆయనకు సంబంధం లేని అత్మహత్యలను అడ్డం పెట్టుకొని జిల్లాలో శాంతి సామరస్యాలకు భంగం కలిగిస్తున్నారని ఇకనైనా ఇటువంటి ఉన్మాద చర్యలు మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఆర్.డి.ఓ జి.ఎల్లయ్య, నారమల్ల వెంకన్న, చింతమల్ల సుందర్ రావు, చింతల రవి, చిలకబత్తిని కనకయ్య విక్టర్, రామకృష్ణ, ఎల్.హెచ్.పి.ఎస్ రాష్ట్ర నాయకులు కిషన్ నాయక్ మొదలైన వారు పాల్గొని మత రాజకీయాలను వ్యతిరేకించారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను మోసం చేస్తున్నాయి

### టిడిపి మండల కార్యదర్శి ధర్మరాజుల శంకర్



**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 26(అక్షర వెలుగు):** ప్రజల సమస్యలు పట్టించుకోకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయని టిడిపి మండల కార్యదర్శి ధర్మరాజుల శంకర్ మండిపడ్డారు. మంగళవారం పినపాక మండలం జానంపేట గ్రామంలో టిడిపి మండల అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు అధ్యక్షతన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో టిడిపి మండల కార్యదర్శి ధర్మరాజుల శంకర్ మాట్లాడుతూ.. ఢిల్లీకి పోయి ముఖ్యమంత్రి కేసీఆర్, ఢిల్లీలో ఉన్నవారు గల్లీకి వచ్చి ధర్నాలు చేస్తూ ప్రజలను పక్కదోవ పట్టిస్తున్నారన్నారు. ఇసుక రవాణాతో టీఆర్ఎస్ వారు జేబులు నింపుకుంటున్నారని, బ్రాందీ షాపుల ఆదాయమే తెలంగాణకు వెన్నెముఖగా మారిందని అన్నారు. కావాలనే ఒకరిపై ఒకరు నిందలు వేసుకొని ధర్నాలు అని నాటకం ఆడుతూ ప్రజలను పక్కదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. మీ నాటకాలను ప్రజలు గమనిస్తున్నారని ప్రజాక్షేత్రంలో మీ ప్రభుత్వాలకు ఓటమి తప్పదని ఆయన మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## పోడు భూముల రక్షణకై ఈనెల 30న ఆళ్లపల్లి మండలంలో జరిగే ప్రదర్శనను జయప్రదం చేయండి

### సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ



**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 26(అక్షర వెలుగు):** పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, పోడు సాగు దారులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని, 57 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఆసరా పెన్షన్ ఇవ్వాలని, దళితులు అందరికీ దళిత బంధు పథకం అమలు చేయాలని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి అమలు చేయాలని సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఈనెల 30వ తేదీన ఆళ్లపల్లి మండలంలో జరిగే ప్రదర్శనను జయప్రదం చేయాలని సిపిఐ(ఎం-ఎల్ )న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఆవునూరి మధు, ఇల్లందు డివిజన్ కమిటీ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావులు పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని సుద్ధ రేవు గ్రామంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ పోడు భూములకు పట్టాలు ఇస్తామని పోడు సాగు చేసుకునే పోడు సాగు దారు లు అందరూ దరఖాస్తులు చేసుకోవాలని అన్నాడని తన మాటలు నమ్మి దరఖాస్తులు చేసుకుంటే దరఖాస్తులు పరిష్కరించక పోగా దరఖాస్తులు చేసుకున్నవారు పోడు భూములలో ట్రన్చీలు కొడుతున్నారని విమర్శించారు. ఈ ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ఈనెల 30వ తేదీన ఆళ్లపల్లి మండలంలో జరుగు ప్రదర్శనను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు బట్టు సురేష్, గుండాల సర్పంచ్ కొమరం సీతారాములు, గుండాల సబ్ డివిజన్ కార్యదర్శి అరెం నరేష్, కొమరం సత్యనారాయణ, కొమరం హనుమంతు, బతిని సత్యం, పీ వై ఎల్ జిల్లా కార్యదర్శి పర్శక రవి, మండల నాయకులు పాయం సత్యం, గొగ్గెల రామయ్య, ఎల్ల బోయిన ఉప్పలయ్య, పీవై ఎల్ జిల్లా నాయకులు మొకా ళ్ల శేఖర్,పూనెం నరసన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యతకు నిదర్శనం ఇఫ్తార్

### పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



దోమ, ఏప్రిల్ 26 (అక్షర వెలుగు)దోమ మండల కేంద్రంలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న పరిగి ఎమ్మెల్యే దోమ మండల కేంద్రంలోని మజీద్లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు లో పాల్గొని ముస్లిం సోదరులకు పండ్లు తినిపించి ఉపవాస దీక్షను విరమింపజేశిన పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి గారు, డీసీసీబీ చైర్మన్ మనోహర్ రెడ్డి గారు మరియు తెరాస రాష్ట్ర నాయకులు కొప్పుల అనిల్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదరి సోదరులకు ముందుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో దోమ మండల ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, ముస్లిం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన కాంగ్రెస్ ఇంటింటికి సీతక్క జెండా పండుగ కార్యక్రమంలో ఎమ్మెల్యే సీతక్క జెండా ఆవిష్కరణ



**ములుగు, ఏప్రిల్ 26 (అక్షర వెలుగు):** జిల్లా కేంద్రంలోని గోవిందరావుపేట మండలంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపూత్ సీతారాం నాయక్ ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన కాంగ్రెస్ ఇంటింటికి సీతక్క కార్యక్రమంలో ములుగు ఎమ్మెల్యే సీతక్క గారు గ్రామ గ్రామాన జెండా ఆవిష్కరిస్తూ అనేక ప్రజా సమస్యలు తెలుసుకుంటూ అసెంబ్లీ సమావేశంలో ఈ సమస్యలపై మాట్లాడితే టిఆర్ఎస్ నాయకులు మా గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారు కాబట్టి ఈ కార్యక్రమం చేస్తూ వారు చెప్పేది అన్ని అబద్ధాలు ప్రజల సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టుగా ఉంది అని చెప్పి ఈ గ్రామ గ్రామాన కాంగ్రెస్ ఇంటింటికి సీతక్క కార్యక్రమం చేస్తూ ఈరోజు చంద్రుతండా లక్ష్మీపురం మొద్దులగూడెం గాంధీనగర్ గ్రామాలలో పాదయాత్ర చేయడం జరిగింది వారి వెంట ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు నల్లెల కుమారస్వామి పిఎసిఎస్ చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు దాసరి సుధాకర్ ఎస్.టి సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు కన్నయ్య కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వేల్పుగొండ పూర్ణచందర్ కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు చింతా క్రాంతి బీసీ సెల్ మండల అధ్యక్షుడు కడబోయిన రవి మండల ఎస్ టి సెల్ అధ్యక్షుడు భూక్య రాజు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జెట్టి సోమయ్య సుద్ది రెడ్డి జనార్దన్ రెడ్డి కొంపల్లి శ్రీనివాస్ రెడ్డి జంపాల చంద్రశేఖర్ పడిదల సాంబయ్య సర్పంచులు ఉప సర్పంచులు మహిళా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు వార్డ్ నెంబర్లు అనుబంధ సంఘాల నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## గొత్తికోయ గూడెంలో సోలార్ లాంతర్లు, బియ్యం, దుస్తుల పంపిణీ చేసిన ములుగు ఎమ్మెల్యే సీతక్క




**ములుగు, ఏప్రిల్ 26 (అక్షర వెలుగు):** గోవిందారావుపేట మండలం కర్లపెల్లి గ్రామం పరధి లోని బూడిద గడ్డ ఆదివాసీ గొత్తి కోయ గూడెం లోని 35 కుటుంబాలకు సోలార్ లాంతర్లు బియ్యం పిల్లలకు దుస్తులు చెప్పులు యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ వారి సహకారం తో పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే సీతక్క ఈ సందర్భంగా మాట్లాడుతూ..ఊరికి దూరంగా అడవినే నమ్ముకొని బతుకుతున్న గొత్తి కోయ గూడెం ప్రజలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మెరుగైన వసతులు ముఖ్యంగా విద్య వైద్యం రోడ్డు విద్యుత్తు అంగన్ వాడి సెంటర్ లాంటి సౌకర్యాలు కల్పించాలని సరైన పౌష్టిక ఆహారం లేక పిల్లలు ఎదుగుదల సరిగా లేని పరిస్థితి ఉందని ఒక పూట తింటే ఇంకో పూట పస్తుల ఉండే వీరికి దాతలు ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందించాలని మనం ఎంత సంపాదించం అనేది ముఖ్యం కాదు ఎంత మంది పేద ప్రజలకు సహాయం చేశాం అనేదే ముఖ్యం అని నా చివరి శ్వాస వరకు పేద ప్రజల కష్ట సుఖాల్లో పాలు పంచుకుంటానునని కనీస వసతులు లేని గ్రామాలు చాలా ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని సీతక్క అన్నారు ఈ కార్యక్రమంలో యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ సభ్యులు కిరణ్ రాములు మహేందర్ సతీష్ నవీన్ మరియు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చింత క్రాంతి కుమార్ వార్డు సభ్యులు మాలోత్ శంకర్ చింత వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## నిరాధారమైన కథనాలు సరికాదు

### సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్



**ములుగు, ఏప్రిల్ 26 (అక్షర వెలుగు):** జిల్లా కేంద్రంలోని పలు పత్రికలలో నిరాధారమైన వ్యాఖ్యలతో కూడి వస్తున్న కథనాలను ఖండిస్తున్నట్లు ములుగు భుపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ అన్నారు బండారుపల్లి గ్రామంలోని 1571 గజాల ప్రభుత్వ భూమిని తప్పుడు రిజిస్ట్రేషన్ చేసినట్లు వచ్చిన కథనాలు సరైనవి కావని గ్రామ పంచాయితీ పరిధిలోని ఇల్లు ఇంటికి సంబంధించిన ఆన్ లైన్ అసెస్మెంట్ మరియు ప్లాన్ పర్మిషన్ పత్రంలో ఉన్న విస్తీర్ణం ప్రామాణికంతో రిజిస్ట్రేషన్ చేసినట్లు తస్లీమా తెలిపారు అదే విధంగా ఇట్టి ఆస్తికి సంభందించిన వ్యక్తులు నాకు భినామి అంటూ వస్తున్న కథనాలపై తీవ్రంగా ఖండిస్తూ అదే విధంగా ఆ ఆస్తిపై కొందరు దాడులు చేసుకున్నట్లు నా దృష్టికి వచ్చినందున దీనిపై స్పందిస్తూ ఎలాంటి వివాదాలకైన నేను చట్టాన్ని గౌరవించే వ్యక్తిగా చెపుతున్న ఇలాంటి భౌతిక దాడులు చేసుకోవద్దని ఏమైనా ఉంటే చట్ట ప్రకారంగా న్యాయస్థానాలను ఆశ్రయించాలని సూచించారు అదే విధంగా నాపైన నిరాధారమైన ఆరోపణలు చేస్తూ నా ఉద్యోగ రీత్యా మరియు వ్యక్తిగత జీవితంలో నన్ను ఇబ్బంది పెడుతున్న ప్రతి ఒక్కరిపై చట్ట పరంగా వెళతానని తస్లీమా అన్నారు.

# తెలంగాణ వ్యతిరేకులకు బుద్ధి చెబుతాం



- గుజరాత్‌లో కూడా 24 గంటల కరెంట్ లేదు
- అభివృద్ధిలో తెలంగాణతో పోటీ పడే రాష్ట్రం లేదు
- మోడీ మాటలు తప్ప చేతల్లో పూర్తి విఫలం
- ఉద్యమంలో లేనివారంతా పాదయాత్రలతో బిజీ
- మీడియా సమావేశంలో మంత్రి నిరంజన్ రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 26 (అక్షర వెలుగు):** రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీస్తోన్న తెలంగాణ వ్యతిరేకులను సరైన సమయంలో నేలకేసి కొడుతామని వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి హెచ్చరించారు. తెలంగాణ వ్యతిరేకులు ఆది నుంచి కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణ పునర్నిర్మాణాన్ని తాము గురుతర బాధ్యతగా భావిస్తున్నామని నిరంజన్ రెడ్డి తేల్చిచెప్పారు. తెలంగాణ భవన్‌లో మంత్రి నిరంజన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఆది నుంచి తెలంగాణకు అడ్డుపడి, కించపరిచే వాళ్ళు ఏ పార్టీలో ఉన్న అదే రీతిని అవలంబిస్తున్నారని మంత్రి మండిపడ్డారు. తెలంగాణతో పోల్చితే ఏ రాష్ట్రం కూడా దరిదాపున లేదన్నారు. టీఆర్ఎస్ వట్టిమాటలు, గాలి మాటలు చెప్పే పార్టీ కాదన్నారు. దేశ ప్రధానిగా ఉన్న మోదీ.. ఆయన సొంత రాష్ట్రం గుజరాత్‌లో కూడా ఎక్కడా అభివృద్ధి కనిపించటం లేదని విమర్శించారు. తెలంగాణ ఉద్యమంలో ఎక్కడ కనపడని వాళ్ళు యాత్రల పేరిట తిరుగుతున్నారని మంత్రి నిరంజన్ రెడ్డి ఎద్దేవా చేశారు. గుజరాత్ ఏర్పడి 62 ఏళ్లయినా కరెంట్ కష్టాలున్నాయన్నారు. ఎనిమిదేండ్లలో తెలంగాణలో 24 గంటల విద్యుత్ అందిస్తున్నాం. సంక్షేమం మీద అత్యధికంగా ఖర్చు చేస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమే అని స్పష్టం చేశారు. తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా లేవన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలు అమ్మడం ద్వారా రిజర్వేషన్లు అందక నష్టపోతున్నారని తెలిపారు. బీజేపీ నాయకులు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని నిరంజన్ రెడ్డి ధ్వజమెత్తారు. తెలంగాణ నుంచి కేంద్రానికి పన్నుల రూపంలో రూ. 3,65,791 కోట్లు చెల్లించామని గుర్తు చేశారు. కేంద్రం నుంచి హక్కు ప్రకారం తెలంగాణకు వచ్చింది రూ. 1,68,647 కోట్లు అని తెలిపారు. 2014లో జీడీపీలో 17.4 శాతం మ్యానుఫ్యాక్షరింగ్ సెక్టార్ ఉండేది. ఈ ఎనిమిదేండ్లలో మ్యానుఫ్యాక్షరింగ్ సెక్టార్ జీడీపీలో 14 శాతానికి పడిపోయిందన్నారు. మేకిన్ ఇండియా అట్టర్ ఎ÷-లాప్ అయిందన్నారు. ఐదు కోట్ల ఉద్యోగాల నుంచి 3 కోట్ల ఉద్యోగాలకు పడిపోయిందన్నారు. దేశంలో 45 ఏండ్లలో ఎప్పుడూ లేనంతగా నిరుద్యోగం పెరిగిపోయిందన్నారు. 15 లక్షలకు పైగా కేంద్రంలో ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. మోదీ నియమించుకున్న ఆర్థికవేత్తలు తమ పదవులకు రాజీనామా చేస్తున్నారు. ఇప్పటికైనా మోదీ ఆత్మవిమర్శ చేసుకోవాలని సూచించారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టులు, విద్యాసంస్థలు, వర్సిటీల కోసం బండి సంజయ్ పాదయాత్ర చేస్తే బాగుంటుందని మంత్రి సూచించారు. కృష్ణా నదిలో వాటా ఇవ్వాలని యాత్ర చేయాలి. కాళేశ్వరం ప్రాజెక్టుకు ఏదైనా సాయం చేయాలని యాత్ర చేయాలి. రైతుబంధు, రైతుబీమా దేశ వ్యాప్తంగా అమలు చేయాలని యాత్ర చేయాలి. బండి సంజయ్‌కు ఉన్న అవగాహన గుండు సున్నా అని నిరంజన్ రెడ్డి తెలిపారు.

# ఎలక్ట్రిక్ వాహనాలు పేలిపోవడంపై కేంద్రం సీరియస్

- వాహనాలను వెనక్కి తీసుకుని పరిశీలించాలి
- ప్రమాదాలు జరక్కుండా మళ్లీ చెక్ చేయండి
- తయారీదారులకు కేంద్రమంత్రి గడ్కరీ ఆదేశాలు



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 26 (అక్షర వెలుగు):** దేశంలో ఎలక్ట్రిక్ వాహనాలు కాలిపోతుండడం, బ్యాటరీలు పేలిపోతుండడం.. పలువురు మృతి చెందుతుండడం, గాయపడుతున్న ఘటనలు కలవరపెడుతున్నాయి. దీంతో మార్కెట్‌లో ఈ-బైకులు కొనేవాళ్ల సంఖ్య క్రమంగా తగ్గిపోతోంది. భవిష్యత్తు అంతా ఈవీదే అనే నమ్మకంతో అడుగు పెట్టిన కంపెనీలకు ఈ పరిణామాలు మింగుడు పడనివ్వడం లేదు. ఈ తరుణంలో.. కేంద్ర రోడ్డురవాణా , రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ కీలక ప్రకటన చేశారు. లోపాలున్న వాహనాలను తక్షణమే వెనక్కి తెప్పించుకోవాలని వాహనాల కంపెనీలను మంగళవారం ఆయన కోరారు. అంతేకాదు.. మార్చి, ఏప్రిల్, మే నెలల్లో వేడిమి వల్ల ఈవీ బ్యాటరీలకు సమస్య తలెత్తుతుందన్న అనుమానాలు వ్యక్తం చేశారు. దేశంలో ఈవీ పరిశ్రమ ఇప్పుడే మొదలైంది. కాబట్టి ప్రస్తుత పరిణామాల ఆధారంగా ప్రభుత్వం దీనికి అడ్డుకట్ట వేయాలనుకోవట్లేదు. ఈవీలను వాడుకంలోకి తేవాలన్నదే మా సంపూర్ణ లక్ష్యం. కానీ, వాహన దారుల రక్షణ-భద్రతలను ముఖ్యప్రాధాన్యతలుగా ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంటుందని, ప్రాణాలతో ముడిపడిన విషయం కాబట్టి రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. వాహనాలను మార్కెట్‌లోకి తెచ్చే ముందు కంపెనీలే ముందస్తుగా స్పందించి.. తగిన చర్యలు చేపట్టాలంటూ మంత్రి గడ్కరీ పిలుపు ఇచ్చాడు. వేసవి సీజన్ కావడంతోనే ఈవీ బ్యాటరీల ప్రమాదాలు జరుగుతున్నాయని అభిప్రాయపడిన ఆయన.. ఈ వరుస ప్రమాదాల ఆధారంగా ఈవీ రంగానికి ఎలాంటి అవాంతరాలు కలిగించబోమని హామీ ఇచ్చారు. కంపెనీలు, నిపుణులు ఈ సమస్యలకు పరిష్కారం చూపించాలంటూ ఆయన కోరారు. ఇదిలా ఉండగా.. లోపాలున్న వాహనాల ప్రమాదాలపై ఇంతకు ముందే మంత్రి గడ్కరీ స్పందించారు. తక్షణమే అలాంటి ఎలక్ట్రిక్ వాహనాలను వెనక్కి రప్పించుకోవాలని, నిర్లక్ష్యం ఉన్నట్లు తేలితే.. జరిమానాలు భారీగా ఉంటాయని తీవ్రంగా హెచ్చరించారు కూడా. మరోవైపు ది సెంటర్ ఫర్ ÷ర్ ఎక్స్‌ప÷-లోజివ్ అండ్ ఎన్విరాన్‌మెంట్ సేఫ్టీ (సీఎఫ్ఈఈఎస్) పుణెలో జరిగిన ఒలా బైక్ మంటల్లో కాలిపోయిన ప్రమాదంపై విచారణ చేస్తోంది. ఘటనపై దర్యాప్తుతో పాటు ఇలాంటి ప్రమాదాలు జరగకుండా ఎలాంటి చర్యలు చేపట్టాలో ఈ విభాగం సూచించనుంది.

## కోవిడ్ నిబంధనల మేరకు టెన్త్ పరీక్షా కేంద్రాలు

### ఏర్పాట్లు చేస్తున్న అధికారులు

**హైదరాబాద్, ఏప్రిల్ 26 (అక్షర వెలుగు):** కొవిడ్ నిబంధనలను అనుసరించే ఈ ఏడాది పదో తరగతి పరీక్షలను నిర్వహించనున్నారు. మే 11 నుంచి 20 తేదీ వరకు పరీక్షలు జరుగనున్నాయి. ఇందుకోసం ఇప్పటి నుంచే ఏర్పాట్లు చేస్తున్నారు. గతంలో పాటించిన నిబంధనలను ఈ ఏడాది సైతం అమలు చేయనున్నారు. ముఖ్యంగా సామాజిక దూరాన్ని తప్పనిసరిగా పాటించ నున్నారు. ఈ నేపథ్యంలోనే పరీక్ష కేంద్రాల సంఖ్య భారీగా పెరిగింది. ఈ ఏడాది 2,861 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయాలని అధికారులు నిర్ణయించారు. 2020లో 2,393 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయగా.. 2021లో కొవిడ్ ఉధృతి నేపథ్యంలో పరీక్షలను నిర్వహించలేదు. తాజా పరిస్థితుల దృష్ట్యా 468 పరీక్ష కేంద్రాలను పెంచారు. ఈ ఏడాది ఎస్సెస్సీ పరీక్షలకు 5.09 లక్షల విద్యార్థులు హాజరుకాబోతున్నారు.

# అభివృద్ధే అజెండాగా పనిచేస్తున్న తెలంగాణ ప్రభుత్వం

### మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**మహబూబాబాద్ ,ఏప్రిల్ 26 (అక్షర వెలుగు):** తొర్రూరు మున్సిపాలిటీ లోని 16 వార్డుల్లో ఒక్కొక్క వార్డులో సుమారు 50 లక్షల చొప్పున నిధులతో ఏర్పాటు చేయు సీసీ రోడ్లు, మురుగు నీటి కాలువల పనులకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచి నీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు జిల్లా కలెక్టర్ కె. శశాంక తో కలిసి శంకుస్థాపన చేశారు.తొర్రూర్ మున్సిపాలిటీలో వార్డుల వారీగా వాడవాడలా తిరుగుతూ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తూ ప్రభుత్వం అందించే అభివృద్ధి సంక్షేమ ఫలాలను ప్రజలు సద్వినియోగం చేసుకొవాలని, ప్రతి మారుమూల పల్లెలు, పట్టణాలు సబ్బండ జాతుల అభివృద్ధికి కృషి చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని మంత్రి అన్నారుఅడుగడుగునా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కు పుష్పాభిషేకం చేస్తూ, మేళతాళాలతో, కోలాటాల తో మహిళలు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ, పాలనా సౌలభ్యం కోసం నూతన జిల్లాలను ఏర్పాటు చేసుకొని తొర్రూర్ డివిజన్ కేంద్రం మున్సిపాలిటీగా హోదా కల్పించుకొని అన్ని విధాలుగా అభివృద్ధి లో ఆదర్శప్రాయంగా తొర్రూర్ పట్టణాన్ని సుందరీకరణ చేసుకుంటున్నామని, పట్టణంలో డివైడర్ ల నిర్మాణం, సెంట్రల్ లైటింగ్, పట్టణ ప్రకృతి వనాలు, పార్కు, వివిధ రకాల భవనాలు, సిసి రోడ్లు, మురికి కాలువ డ్రైనేజ్ నిర్మాణాలతో పట్టణాన్ని అభివృద్ధి చేసుకుంటున్నామని, ప్రతి వార్డులో సుమారు 50 లక్షల రూపాయలతో సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తున్నట్లుగా మంత్రి తెలిపారు.70 ఏళ్ల గత పాలనలో నోచుకోని అభివృద్ధి, ఏడేండ్ల నుండి ఆదర్శప్రాయమైన నిర్మాణాలు అభివృద్ధి, వినూత్న సంక్షేమ పథకాలతో తెలంగాణ ప్రజల జీవన విధానంలో ఎన్నో మార్పులను తెస్తూ, వలసలను తగ్గుముఖం పట్టిస్తూ, కరోనా కష్టకాలంలో కంటికి రెప్పలా కాపాడుకొని, రైతుల అభివృద్ధి కై రైతుబంధు, నాణ్యమైన 24 గంటల కోతలు లేని కరెంటు సరఫరా, ప్రతి పొలానికి జలాలను అందిస్తున్నామని, రైతు బీమా, స్త్రీల అభ్యున్నతికి అమ్మ ఒడి, కేసీఆర్ కిట్లు, తల్లీబిడ్డల సంక్షేమం ప్రభుత్వం బాధ్యతగా పలు సౌకర్యాలు కల్పించి ఆదుకుంటుంది అన్నారు. ప్రతి గడపకు మిషన్ భగీరథ నీరును అందిస్తూ ఆడపడుచుల కష్టాలను తీర్చారని, అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదరించాలని, భవిష్యత్తులో మరింత అభివృద్ధిని ఆకాంక్షించాలని మంత్రి తెలిపారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మంత్రివర్యులు తెలిపిన విధంగా మంజూరు చేసి గ్రౌండింగ్ అయిన పనులు త్వరితగతిన అధికార యంత్రాంగం ద్వారా పూర్తి చేయిస్తానని తెలిపారు. ఈ వేసవిలోగా పనులు పూర్తి చేసి కాలనీ వాసులకు అందించాలని, అందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at **GPR PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
TITLE CODE.TELTEL02057, Cell:8464816456 Email: aksharavelugudaily@gmail.com, Website: www.aksharavelugu.com